నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నల్లగొండ
మంగళవారం | ఫిబ్రవరి 13, 2024 | www.navatelangana.com

చలో నల్గొండ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చండూరు

నేడు నల్గొండలో జరిగే సభకు విద్యార్థులు, రైతులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు పనస లింగస్వామి గౌడ్ కోరారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ రేపు జరగబోయే కృష్ణ జలాలు,కేఆర్ఎంబీ పై వాస్తవాలు ప్రజలకు వివరించడమే చేయడమే టార్గెట్‌గా కృష్ణా జలాలలో తెలంగాణ రాష్ట్ర హక్కుల సాధన లక్ష్యంగా బీఆర్ఎస్ భారీ సభ నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి సతీష్ కిరణ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నారాపాక శంకర్‌కు మాతృవియోగం

నవతెలంగాణ-చండూరు

మండల పరిధిలోని నేర్మట గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు నారాపాక శంకర్‌కు మాతృ వియోగం జరిగింది. తన తల్లి వల్లమ్మ (76) అనారోగ్యంతో నల్లగొండ లో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ చండూరు మండల కమిటీ (సిఐటియు) ఆధ్వర్యంలో పూలమాలలు వేసినివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయగౌడ్ మాట్లాడుతూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబానికి ఎల్లప్పుడూ సీఐటీయూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమారుడు నారాపాక శంకర్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ చండూరు మండలఅధ్యక్షులు నాంపల్లి శంకర్, మండల సహాయ కార్యదర్శివెంకటాచారి,మండల ఉపాధ్యక్షులు నాగిళ్ల లక్ష్మణ్, మండల నాయకులు ఈరటి దేవరాజ్, నారపాక యాదయ్య,నారపాక మల్లయ్య, లక్ష్మయ్య, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు నల్లగొండకు కేసీఆర్ రాక

- రెండు లక్షల మందితో భారీ బహిరంగ సభ
- కాంగ్రెస్ తీరుపై ప్రజల్లో తిరుగుబాటు
- కేంద్రంతో కాంగ్రెస్ లోపాయ కారి ఒప్పందం
  కేసీఆర్ సభకు భారీగా ప్రజలు
- సభ ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి





నవతెలంగాణ-నల్గొండటౌన్

కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించటాన్ని నిరసిస్తూ రెండు లక్షల మందితో తలపెట్టిన కెసిఆర్ బహిరంగ సభకు బీఆర్ఎస్ ఏర్పాట్లు మొదలుపెట్టింది. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సభ కోసం అనువైన స్థలాన్ని ఎంపిక చేసింది. నల్లగొండ పట్టణ శివారులోని మర్రిగూడ బైపాస్ వద్ద నార్కట్‌పల్లి-అద్దంకి హైవేకి ఆనుకొని ఉన్న విశాలమైన స్థలంలో సభను నిర్వహించనున్నారు. సభ ఏర్పాట్లను మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా పరిషత్ చైర్మెన్‌బండ నరేందర్ రెడ్డి, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్‌రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, చిరుమర్తి లింగయ్య పరిశీలించారు. ఈ సభకు కృష్ణానదీ పరీవాహక ప్రాంత జిల్లాల నుంచి భారీ సంఖ్యలో రైతులు, ప్రజలను సమీకరించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. బహిరంగ సభకు ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి ప్రజలు తరలిరానున్న నేపథ్యంలో విశాలమైన స్థలాన్ని ఎంపికచేశారు. నల్లగొండ నలువైపుల నుంచి సులువుగా సభాస్థలానికి చేరుకునేందుకు చర్యలు తీసుకున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలోనూ కేసీఆర్ హాజరైన బహిరంగ సభను ఇక్కడే నిర్వహించారు.

కాంగ్రెస్ తీరుపై ప్రజల్లో తిరుగుబాటు

సభ ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

కాంగ్రెస్ తీరుపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో జరిగే కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాటను సోమవారం పరిశీలించి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి కేంద్రంతో లోపాయకారి ఒప్పందం ఉందన్నారు. సీఎంగా కేసీఆర్ ఉన్నప్పుడు సాగర్ ప్రాజెక్టును ఆక్రమించడానికి ఏపీ వస్తే మేమే తరిమామని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ సీఎం, మంత్రులు సాగర్ ప్రాజెక్టుకు ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నించారు. కృష్ణా జలాల హక్కులపై బీఆర్ఎస్ పోరాటంతోనే కేఆర్ఎంబీకి అప్పగించలేదని కాంగ్రెస్ తీర్మానం చేసిందని పేర్కొన్నారు. నవంబర్‌లోనే తెలంగాణ ఒప్పుకోట్లేదన్న కెఆర్ఎంబి ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం అంగీకరించిందని చెప్పడమే నిదర్శనం అన్నారు. ఇది రాష్ట్ర హక్కుల సమస్య రాజకీయాలకు సమయం కాదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కలిసి పోరాడుదాం అని చెప్పిన కాంగ్రెస్ ముందుకు రాట్లేదని తెలిపారు. సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేల లంతా మేడిగడ్డ కాదు ఏ గడ్డకు వెళ్లినా ప్రయోజనం లేదని చెప్పారు. తెలంగాణా హక్కుల కోసం పుట్టిందే బీఆర్ఎస్ అది కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్‌వి చిల్లర మాటలు అధికారంలో ఉన్నామని ఇంకా ఎక్కువ చేస్తున్నారని మండిపడ్డారు. ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాల నుండి ప్రజలు భారీగా కేసీఆర్ సభకు హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్‌చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షులు రవీందర్ కుమార్ నాయక్, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్ కుమార్, చిరుమర్తి లింగయ్య, మున్సిపల్ మాజీ చైర్మెన్ మందడి సైదిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

చేతివృత్తిదారుల సంక్షేమం కోసం 20వేల కోట్లు కేటాయించాలి

- చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు బండా శ్రీశైలం, గంజి మురళీధర్



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో చేతి వృత్తిదారుల వృత్తి రక్షణ, సంక్షేమం కోసం 20వేల కోట్ల రూపాయలు కేటాయించి వృత్తిదారులను ఆదుకోవాలని కోరుతూ సోమవారం చేతివృత్తిదారుల సంఘం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్ మాట్లాడుతూ చేనేత, కల్లుగీత, గొర్ల మేకల పెంపకం దారులు, రజక ,మత్స్య , కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, కంసాలి, క్షౌర, శిల్ప ,దూదేకుల, టైలరింగ్, ఒగ్గు కథ, మంద హెచ్చులు గంగిరెద్దులు బ్యాండ్ వాయిద్య, సాంస్కృతిక కళాకారులు నేటికీ వృత్తులను నమ్ముకొని వాటి పైనే ఆధారపడి తమ కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. ఈ వృత్తులపై బహుళ జాతి కంపెనీలు కార్పోరేట్ శక్తులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు ఈ వృత్తులను దెబ్బతీయడం వల్ల వృత్తులు కోల్పోయి తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేయబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు రాష్ట్ర బడ్జెట్లో వృత్తిదారులకు 20వేల కోట్ల రూపాయలు కేటాయించి వృత్తిదారుల సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన రాష్ట్ర ఫెడరేషన్లు, కార్పొరేషన్లకు పాలకవర్గాలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ఈ నిధులను ఖర్చు చేసి చేతి వృత్తిదారులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల నాయకులు కొండ వెంకన్న, అవిశెట్టి శంకరయ్య, చెరుకు పెద్దలు, సాగర్ల మల్లేష్, సలివొజు సైదాచారి, మురారి మోహన్, గణేష్, శ్రీనివాసచారి,రవీందర్ పాల్గొన్నారు.

గర్ల్స్ కన్వెన్షన్‌కు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు

- వెస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్



నవతెలంగాణ-నల్గొండటౌన్

రెండు రోజులు అత్యంత ఉత్సాహపూర్తంగా నిర్వహించినందుకు తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్ కు ఆర్థికంగా హార్దికంగా సహకరించి అత్యంత విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ప్రయివేటు పాఠశాల కళాశాల యాజమాన్యాలకు, వసతి గృహ అధికారులకు, డాక్టర్లకు, లెక్చరర్‌లకు, మీడియా మిత్రులకు, ప్రజా సంఘాల బాధ్యులకు ధన్యవాదాలు అని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటిశంకర్, అన్నారు. నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వెక్షన్ నల్గొండ పట్టణ కేంద్రంలో స్థానిక యూటీఎఫ్ కార్యాలయంలో రెండో రోజు సోమవారం అత్యంత ఉత్సాహపూర్తంగా నిర్వహించారు. ఈ గర్ల్స్ కన్వెన్షన్ ఇచ్చిన స్ఫూర్తితోభవిష్యత్ లో నల్లగొండ జిల్లాలో విద్యార్థి ఉద్యమాలకు ఉద్యమాలలో విద్యార్థినిలను మరింత బలోపేతం చేయడం కోసం శాయశక్తుల కృషి చేస్తామని తెలిపారు.రాష్ట్ర గర్ల్స్ కన్వెక్షన్ నూతన కమిటీ లోకి జిల్లా కేంద్రంలో లోని ఉమెన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థిని కుంచం కావ్యను ,కో కన్వీనర్ గా నాగార్జున డిగ్రీ కళాశాల విద్యార్థిని స్పందన ను తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మణ్ నాయక్ బుడిగ వేంకటేష్ కోర్ర సైదా నాయక్ , కోరే రమేష్ రవీందర్ జగదీష్ చందు సంపత్ వీరన్న ప్రసన్న న్యూమన్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

చిరంజీవిని కలిసిన సామాజిక వేత్త, నిర్మాత మూసా ఆలీఖాన్



నవతెలంగాణ-మిర్యాలగూడ

మెగాస్టార్ చిరంజీవికి పద్మ విభూషణ్ పురస్కారం రావడంతో చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానంతో పాటు సేవా కార్యక్రమాలు చేస్తున్న మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు చిరంజీవిని కలిసే అవకాశాన్ని చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ కల్పించడం జరిగిందని సామాజిక వేత్త నిర్మాత మూసా అలీఖాన్ అన్నారు. అందులో భాగంగా మిర్యాలగూడ నుంచి తనకు ఆహ్వానం అందిందని మూసా ఆలీఖాన్ తెలిపారు.ఈ సందర్భంగా మూసా అలీ ఖాన్ మాట్లాడుతూ ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తున్న చిరంజీవి గారిని కలవడం ఎంతో తృప్తినిచ్చిందని, మెగాస్టార్‌అభిమానులు చిరంజీవి స్ఫూర్తితో భవిష్యత్తులో ఇంకా ఎన్నో సేవాకార్యక్రమాలు చేస్తామని చెప్పారు. మిర్యాలగూడ నుంచి తనను ఆహ్వానించిన స్వామి నాయుడు, చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ కు మూసా ఆలీ ఖాన్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పట్టణ ప్రముఖులు ,కళాకారులు, చిరంజీవి అభిమానులు మూసా ఆలీఖాన్‌ను అభినందనలు తెలిపారు.

బంద్‌ను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-నకిరేకల్

ఈ నెల 16వ తేదీన పాఠశాలలో వంట బంద్ చేసి దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (సీఐటీయు) జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులను కోరారు. సోమవారం నకిరేకల్ పట్టణ వ్యవసాయ కార్యాలయం ఆవరణలో మధ్యాహ్న భోజన పథకం యూనియన్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరారు. స్కీంవర్క్‌లో పని చేస్తున్నటువంటి మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించి అమలు చేయాలని కోరారు. అనంతరం నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా కందికట్ల వసంత, వంటెపాక సైదమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు వంటేపాక వెంకటేశ్వర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు వసంత, నరసమ్మ, మంగమ్మ, వెంకటమ్మ ,అంతమ్మ, గౌరమ్మ ఎల్లమ్మ తిరుమలమ్మ, సైదమ్మ, లక్ష్మమ్మ, బుచ్చమ్మ, ఈరమ్మ, సైదమ్మ, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇసుకవాగును పరిశీలించిన తహసీల్దార్, ఎస్సై



నవతెలంగాణ కథనానికి స్పందన

నవ తెలంగాణ - చండూరు

నవతెలంగాణలో ప్రచురితమైన 'చండూరు వాగు నుండి ఇసుక అక్రమ రవాణా' కథనానికి అధికారులు స్పందించారు. సోమవారం సోమవారం మండల కేంద్రంలో ఉన్న వాగును, ఇసుక గోతులను తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎస్సై ఉప్పు సురేష్ పరిశీలించారు. బుకింగ్ లేకుండా రాత్రి,పగలు ఇసుకను అక్రమంగా తరలిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, వారిపై వాల్టా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

హస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : తహసీల్దార్



నవతెలంగాణ-మిర్యాలగూడ

సంక్షేమహాస్టళ్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మిర్యాలగూడ తహసీల్దార్ హరిబాబు అన్నారు. సోమవారం పట్టణంలోని గిరిజన బాలికల వసతిగృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. హాస్టళ్ళ నిర్వాహకులు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని, వంటలలో నాణ్యమైన కూరగాయలు ఆహారపదార్థాలు ఉపయోగించాలని కోరారు. కార్యక్రమంలో సమాచార హక్కు వికాస సమితి మండల అధ్యక్షులు ఎంఎ కలీం ఉన్నారు.

టేక్ హోమ్ రేషన్ కార్యక్రమం

నవతెలంగాణ-మిర్యాలగూడ

నాగార్జునసాగర్ మున్సిపాలిటీ పరిధిలోని హిల్‌కాలనీ అంగన్‌వాడీ కేంద్రం-5లో సోమవారం టేక్‌హోం రేషన్ కార్యక్రమాన్ని అంగన్వాడి సూపర్‌వైజర్ గౌసియా భేగం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పసి పిల్లలకు ఏడో నెల నుండి మూడేండ్లు వచ్చేంతవరకు సంబంధిత అంగన్వాడీ కేంద్రం నుండి బాలామృతంతో పాటు గుడ్లను వారింటికే అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కె.సుధ, అంగన్‌వాడీ ఆయా పిచ్చమ్మ, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



- బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి
- పోలీస్ గ్రీవేన్స్ లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్గొండటౌన్

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా ఎస్పీ చందనా దీప్తి అన్నారు.బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని అధికారులను కోరారు. ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

కొనసాగుతున్న బదిలీల ప్రక్రియ

- నల్గొండలో ఇద్దరు జిల్లా అధికారుల బదిలీ

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా జిల్లాలో బదిలీల ప్రక్రియ కొనసాగుతోంది. గత రెండు రోజుల క్రితం ఐదుగురుతహల్దార్లను బదిలీ చేసిన ప్రభుత్వం, ఆదివారం జిల్లాలోని 28 మంది ఎంపీడీవోలను బదిలీ చేసింది. తాజాగా సోమవారం నల్లగొండ డీఆర్‌డిఏ పీడీ కాలిందిని ఆదిలాబాద్ జెడ్పీ డిప్యూటీ సీఈఓ గా, నల్లగొండ డీపీఓ విష్ణువర్ధన్ రెడ్డిని యాదాద్రి భువనగిరి జిల్లా జెడ్పీ డిప్యూటీ సీఈవోగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో డిఆర్డిఏ పీడిగా ప్రస్తుతం పనిచేస్తున్న టి. నాగిరెడ్డిని నల్లగొండ పీడీగా, నారాయణపేట డిపిఓగా పనిచేస్తున్న కాషా మురళిని నల్లగొండ డిపిఓ గా నియమించింది. అయితే ఇవే కాకుండా ఈనెల 15 వరకు మరి కొంతమంది జిల్లా అధికారులు బదిలీ అయ్యే అవకాశం ఉంది. సొంత జిల్లాలో పనిచేసే వారిని, ఒకే చోట మూడు సంవత్సరాలు పనిచేస్తున్న వారిని, జూన్ లోపు రిటైర్డ్ అయ్యే వారిని ప్రభుత్వం బదిలీ చేయనుంది. బదిలీ అయ్యే జిల్లా అధికారుల్లో హౌసింగ్ పిడి రాజ్ కుమార్, ఐసిడిఎస్ పిడి కృష్ణవేణి, సిపిఓ బాలశౌరి ఇంకా మరి కొంతమంది ఉన్నట్లు తెలిసింది.

బీజేపీ కార్పొరేట్ మతతత్వ విధానాన్ని ప్రతిఘటిద్దాం



నవతెలంగాణ-దేవరకొండ

కేంద్రంలోని బీజేపీ కార్పొరేట్, మతతత్వ విధానం ప్రతిఘటించేందుకు గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి నల్ల వెంకటయ్య పిలుపునిచ్చారు. సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో సమ్మె నోటీస్‌ను మున్సిపల్ మేనేజర్ స్రవంతికి అందజేశారు.అనంతరం మాట్లాడుతూ 2014 లో స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు రైతులు పండించిన పంటలకు ఎమ్ఎస్‌పి మినిమం సపోర్ట్ చెల్లిస్తామన్న హామీని బీజేపీ ప్రభుత్వం నిలబట్టుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంపాయీస్ యూనియన్ నాయకులు పొట్టతారమ్మ,కొత్తపెల్లి జంగయ్య,అంకురి మల్లమ్మ, ఏసోబు, పొట్ట రత్నమ్మ,ఓస్కులవెంకటమ్మ, పొట్ట అరవింద,చిత్రం మల్లమ్మ,బక్కయ్య, అందుగుల రాజ్యలక్ష్మి మాతంగిరాణమ్మ,అంకురి వెంకటమ్మ, పొట్టదుర్గమ్మ, పొట్ట.ముత్యాలు, అంకూరిమరియమ్మ ,పొట్ట జయమ్మ అందుగుల ఈదమ్మ, ఎనిమల్ల అంజమ్మ, ముండ్ల కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రేరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మహాత్మా గాంధీ యూనివర్సిటీ సైన్స్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ యూనిట్- 2,3,4 వాలంటీర్లకి సోమవారం ఇండక్షన్ ప్రోగ్రాం నిర్వహించారు. మొదటగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ఆవశ్యకతను, దాని ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.ప్రేమ్ సాగర్, ప్రోగ్రాం ఆఫీసర్ జి. సుధాకర్, డాక్టర్ పి. శ్రీను, బి .వీరస్వామి, కెమిస్ట్రీ విభాగ అధిపతి డాక్టర్ రూప, ప్రతిభ,మహతి పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు 16న సమ్మె


నవతెలంగాణ-నల్లగొండటౌన్



కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా ,కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ఈ నెల 16న జరిగే కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ అల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. సోమవారం నల్లగొండ భారత ఆహార సంస్థ గొల్లగూడ గోదాం డిపో మేనేజర్ కు, కాంట్రాక్టర్ కందుల వెంకటరమణ గౌడ్ లకు సమ్మె నోటీస్ అందజేసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పుతోందన్నారు. దే రైతాంగానికి మద్దతు ధర చట్టం, జాతీయ ఉపాధి హామీకి నిధులు కేటాయించి 200 రోజులు పని దినాలు రోజు కూలి 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ అధ్యక్షులు పల్లె నగేష్, క్యాజువల్ వర్కర్స్ నాయకులు శ్రీనివాస్, యూనియన్ కార్యదర్శి సుంకరబోయిన వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చెర్మెన్‌గా నాగులవంచ వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-నకిరేకల్



తాటికల్ పీఏసీఎస్ చైర్మెన్‌గా నాగులవంచ వెంకటేశ్వరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు నకిరేకల్ సహకార సంఘం కార్యాలయంలో డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు ఆయనను ఘనంగా శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సీఈఓ జగన్మోహన్ రెడ్డి, కౌన్సిలర్ గాజుల సుకన్య, సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, ఏసుపాదం, నకిరేకంటి నరేందర్ పాల్గొన్నారు.

కారు డిక్కీలో మహిళ మృతదేహం

నవతెలంగాణ - చిట్యాల టౌన్

తెరిచి ఉన్న కారు డిక్కీలో లో మహిళ శవం లభ్యమైన ఘటన సోమవారం పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ...తొలుపునరి రాజుకు చెందిన కారు పార్కు చేసి ఉంది. తన కారు డిక్కీ తెరిచి ఉండడం చూసి, కారు డిక్కీలో మతిస్థిమితం లేని మహిళ చిట్యాల పట్టణానికి చెందిన మర్రి రామకృష్ణ పెద్దమ్మ అయినా ఆవుల ముత్తమ్మ (4)1 మృతిచెంది ఉన్నట్లుగా గుర్తించారు. మృతురాలిది నలగొండ మండలం కేశరాజు పల్లి గ్రామం. ఈ మేరకు రామకృష్ణ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.

త్రిశాంత్‌కు కాంస్య పతకం



నవతెలంగాణ-నల్లగొండటౌన్

నల్గొండ పట్టణంలో ఆదివారం రాత్రి జరిగిన షాటోకాన్ కరాటే రాష్ట్ర టోర్నమెంట్ లో నల్లగొండ పట్టణానికి చెందిన త్రిశాంత్ కుమ్మితే విభాగంలో రిష్విత్ గోల్డ్ మెడల్, కరణ్ గోల్డ్ మెడల్, సిమన్ సిల్వర్ మెడల్ త్రిశాంత్ కాంస్య పతకం సాధించాడు. సందర్భంగా ఎంవీఎస్ కరాటే డైరెక్టర్ నగేష్‌గౌడ్ మట్లాడుతూ స్పోర్ట్స్ సర్టిఫికేట్ వల్ల పిల్లకు మంచి గుర్తింపు ఉంటుందని చెప్పారు.

చలో నల్లగొండను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మర్రిగూడ

నేడు నల్లగొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణా జలాలను (కె ఆర్ఎంబి) కేంద్ర ప్రభుత్వం కు అప్పగించడం ద్వారా రైతాంగానికి జరుగుతున్న నష్టాన్ని వివరించేందుకు జరుగుతున్న చలో నల్లగొండ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని టీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్ సోమవారం ప్రకటనలో కోరారు.రాష్ట్ర ప్రజల హక్కుల సాధనే లక్ష్యంగా టీఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరగబోయే బహిరంగ సభకు మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

మార్కెట్ చైర్ పర్సన్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

అచ్చంపేట మహిళా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పలుస అరుణ పై దాడి చేసిన వారికి కఠినంగా శిక్షించాలని నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలోకోరారు. ఒక మహిళ అని కూడా చూడకుండా రైతులు మార్కెట్ కార్యాలయం నుండి బయటకు తీసుకొచ్చి దాడి చేయడం హేయమైన చర్యని, రాష్ట్ర చరిత్రలో ఇంతవరకు ఎవరికీ జరగని అవమానమని పేర్కొన్నారు. ఆర్యవైశ్య మహిళ, మార్కెట్ చైర్‌పర్సన్ అయినందున నడిరోడ్డుపై అవమానించి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వరకు చీర కొంగు ను పట్టుకొని కొట్టుకుంటూ తీసుకురావడం సిగ్గుచేటని పేర్కొన్నారు.

సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి భూమిని కేటాయించాలని వినతి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈనెల 15వ తేదీన జరగబోయే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి ఆ రోజున పూర్తి సెలవు దినంగా ప్రకటించాలని, సూర్యాపేట జిల్లా కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణం కోసం ఒక ఎకరం ప్రభుత్వ భూమిని కేటాయించాలనికోరుతూ సోమవారం డిప్యూటీ కలెక్టర్‌కు వినతిపత్రం అంజదేశారు.ఈవిషయమై స్పందించిన డిప్యూటీ కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో లంబాడీ ఐక్యవేదిక సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పరదేశ్‌నాయక్, మండల అధ్యక్షులు భూక్యా జహేందర్‌నాయక్, రాజునాయక్, శ్రీనునాయక్, రవినాయక్, వీరన్ననాయక్, నరేష్‌నాయక్ ఉన్నారు.



నూతన వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే


నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వనగండ్ల సైదులు కొనుగోలు చేసిన స్కార్పియో నూతన వాహనాన్ని హైదరాబాదులోని ఎమ్మెల్యే మందుల సామేలు నివాసం దగ్గర ఎమ్మెల్యే చేతుల మీదుగా వాహనాన్ని సోమవారం ప్రారంభించారు.. అనంతరం ఎమ్మెల్యేపై అభిమానంతో వారి ఫొటోతో చేయించిన జ్ఞాపికను నాయకులు దాచేపల్లి వెంకన్న, వనగండ్ల సైదులు ఎమ్మెల్యేకు అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.



మునగాల ఎస్ఐగా బైరెడ్డి అంజిరెడ్డి

నవతెలంగాణ-మునగాల



మునగాల ఎస్ఐగా బైరెడ్డి అంజిరెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు ఇప్పటివరకు సూర్యాపేట జిల్లా అర్వపల్లిలో విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు.ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ లోకేష్‌ను సూర్యాపేట వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీకాగా ఆయన స్థానంలో ఇక్కడకు వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని తెలిపారు.ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు.

విద్యార్థులకు ఆట వస్తువులు పంపిణీ

నవతెలంగాణ-మోతె

మండలపరిధిలోని నామవర ప్రాథమిక పాఠశాలకు ఆ గ్రామానికి చెందిన కీసర విజయపాల్‌రెడ్డి విద్యార్థులకు ఆట వస్తువులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు ఆయన్ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జనార్ధన్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆనంద్, కిశోర్, డేవిడ్,సురేష్‌కుమార్, రామ్మూర్తి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా దంతా, కంటి వైద్య సేవలు అందించడం అభినందనీయమని పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, రామారావులు అన్నారు. సోమవారం పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో గల కళ్యాణి డెంటల్ క్లినిక్ నందు శరత్ మాక్స్ విజన్ ఖమ్మం వారి సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పందిరి ఫౌండేషన్ అధ్యక్షులు పందిరి నాగిరెడ్డితో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత వైద్యం అందించేందుకు సహకరించిన డాక్టర్ కళ్యాణి అంబరీష్, డాక్టర్ శరత్ కుమార్‌లను అభినందించారు. పందిరి ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 400 మందికి ఉచితంగా పరీక్షలు,స్కానింగ్ నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పందిరి ఫౌండేషన్ సెక్రటరీ ఇమ్మడి సతీష్ బాబు, గౌరవ సలహాదారులు సేకు శ్రీనివాసరావు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వంగవేటి రామారావు, చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, మునిసిపల్ వైస్‌చైర్మెన్ కందుల కోటేశ్వరరావు, కొండల్‌రెడ్డి, మేకల వెంకటరావు, పైడిమర్రి రమేష్, వంగవేటి అంబరీష్, వెంపటి ప్రసాద్, వెంపటి రంజిత్ కుమార్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

నవతెలంగాణ-కోదాడరూరల్

వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని 31 వ వార్డు కౌన్సిలర్ టిపిరిశెట్టి సుశీల రాజు సోమవారం అన్నారు. మున్సిపల్ నిధులు రూ.2లక్షల వ్యయంతో డ్రయినేజీ నిర్మాణపనులకు ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. వార్డులో నెలకొన్న సమస్యలు అన్నింటిని పరిష్కరించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోవిందరావు, అజయ్, నరేష్, వెంకట్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలి

నవతెలంగాణ-మునగాల

నేటి శాస్త్ర సాంకేతిక సమాజంలో సామాజిక మాధ్యమాల వాడకంలో పాఠశాల విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మునగాల ఎస్ఐ లోకేష్ అన్నారు.బదిలీ పై వెళ్ళుతున్న ఆయన్ను సోమవారం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉపాధ్యాయులు విద్యార్థులు వీడ్కోలు సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీలై నంత వరకు సామాజిక మాధ్యమాల వాడకానికి దూరంగా వుండటం విద్యా ర్థుల భవిష్యత్‌కు ఎంతో మేలని సూచించారు.అంతకుముందు ఎస్ఐని పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం సీతారామరాజు,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఓరుగంటి రవి, పాఠశాల ఉపాధ్యాయులు జాఫర్, నారాయణ రెడ్డి, ఫాతిమా బేగం, గోవర్ధన్, జ్యోతి, నాగమణి, విద్యా భవాని, ఉషారాణి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-మునగాల

మండలపరిధిలోని ఆకుపాముల స మీపంలో 65వ జాతీయ రహదారి ప్ర క్కన ఉన్న జియో పెట్రోల్ బంక్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి గాయాలై య్యాయి.సోమవారం ఎస్ఐ బైరెడ్డి అం జిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆది వారం రాత్రి 2 గంటల సమయంలో తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం చెందిన సంకినేటి మోహన్ వెంకట సత్యనారాయణ రాజు అతను భార్య దుర్గా నాగలక్ష్మి మనవడు. టీఎస్ జీరో యుఈ 0929 గల అశోక్ లేలాండ్ వాహనంలో ఇంట్లో సామాన్లు వేసుకొని హైదరాబాద్ దగ్గర లోని ఇబ్రహీంపట్నం కు వెళుతుండగా మార్గమధ్యలో ముం దు వెళ్తున్న ఎపి 39 టిఎల్ 7578 గల వాహనాన్ని అతివేగంగా ఢీకొట్టడంతో దుర్గా నాగలక్ష్మి అక్కడి అక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి గాయాలయ్యా యి. చికిత్స నియమిత్తం హాస్పిటల్‌కు తరలించారు.కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకుపోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'కాంగ్రెస్ హామీల గురించి మాట్లాడే నైతిక అర్హత నీకు లేదు'

నవతెలంగాణ-తిరుమలగిరి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై గాదరి కిషోర్ కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ హామీల గురించి మాట్లాడే నైతిక అర్హత నీకు లేదని కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ హామీల గురించి మాట్లాడే అర్హత నీకు లేదని, తుంగతుర్తి నియోజకవర్గాన్ని పదేండ్లు పరిపాలించిన నీవు ఏం అభివృద్ధి చేశావో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.నీవు రాజకీయాలకు పనికి రావని, ఇక్కడి ప్రజలు 50వేల మెజార్టీతో నిన్ను తరిమికొట్టినా బుద్ధి రాకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ సమావేశంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, కాంగ్రెస్ నాయకులు సంకెపల్లి కొండల్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్, మాజీ వైస్ఎంపీపీ సుంకరి జనార్ధన్, కాంగ్రెస్ మండలనాయకులు కందుకూరి లక్ష్మయ్య, దాచేపల్లి వెంకన్న, తిరుమణి యాదగిరి,మాజీ ఎంపీటీసీ దుప్పెల్లి అబ్బాస్, మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు పతేపురం సుధాకర్, గడ్డి దిలీప్, గిలకత్తుల రాముగౌడ్, వీరునాయక్,యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బాకీ సర్జన్,మండల అధ్యక్షులు కుర్ర శ్రీను, గుండపురి గ్రామ శాఖ అధ్యక్షులు బాలకృష్ణ,నాగేంద్ర చారి, లకావత్ విజయ్, రవి,రాముడు,మోహన్ పాల్గొన్నారు.



నర్సింగ్ ఆఫీసర్ మంజులపై సస్పెన్షన్ వేటు ఎత్తివేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట

నర్సింగ్ ఆఫీసర్ మంజులపై సస్పెన్షన్ వేటు ఎత్తివేయాలని తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శివ సాయి కృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఆమె జాయిన్ అయి మూడు రోజులు మాత్రమేనని రిలీవర్‌గా మాత్రమే ఆమె డ్యూటీ చేసిందన్నారు.దానికి బాధ్యత వహించాల్సిన శానిటేషన్, పేస్ట్ కంట్రోల్ సిబ్బందిని వదిలి డాక్టర్, నర్స్‌పై చర్యలు తీసుకోవడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు.మంజుల సస్పెన్షన్ వేటును వెంటనే ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్ అసోసియేషన్ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వం వెంటనే ఆమెను ఉద్యోగంలోకి తీసుకోని డ్యూటీని యథావిధిగా కొనసాగించాలని కోరారు. ఐసీయూలో ఉన్న పేషంట్‌కి ఇలాంటి సంఘటన జరగడం చాలా దురదృష్టకరమైన చర్య అన్నారు.ఈ కార్యక్రమంలో స్టేట్ జనరల్ కోశాధికారి నరేష్, జిల్లా అధ్యక్షులు కొండల్‌నాయక్, జిల్లా జనరల్ సెక్రెటరీ నాగరాజు, ఉపేంద్ర,కన్వీనర్ సుజిత్, వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్, శోభ,శ్రీనివాస్ డిప్యూటీ నర్సింగ్ ఆఫీసర్ వరమ్మ, రేణుక పాల్గొన్నారు.



16న పారిశ్రామిక గ్రామీణబంద్‌ను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

కేంద్ర ప్రభుత్వ మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా 16 న జరిగే పారిశ్రామిక గ్రామీణబంద్‌కు సీపీఐఎం సంపూర్ణ మద్దతు ఇస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి తెలిపారు.సోమవారం స్థానిక జిల్లా కార్యాలయంలో ఎల్గూరి గోవింద్ అధ్యక్షతన సీపీఐ(ఎం)జిల్లా సెంటర్ బాధ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్, మత తత్వ విధానాలను ధిక్కరిస్తూ ప్రతిఘటన పూనుకోవాలని ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర కార్మిక, ఉద్యోగ, కర్షక, కూలీ సంఘాల ఆధ్వర్యంలో ఐక్యంగా సమ్మెకు పిలుపునిచ్చిందన్నారు.ఈ సమ్మెకు సీపీఐఎం మద్దతు ఇవ్వడమే కాకుండా డైరెక్ట్‌గా పాల్గొంటుందని తెలిపారు.కేంద్రంలో అధికారంలోకొచ్చిన బీజేపీ పదేండ్లకాలంలో సాధించింది ఏమీ లేక పోగా, ప్రజలపై పెనభారం వేసిందని విమర్శించారు.భారత్ వెలిగి పోతుంది,అచ్చే దిన్ అయేగా,విశ్వగురువు,ఆత్మనిర్భర్ భారత్, మేకిన్‌ఇండియా వంటి మోస పూరిత నినాదాలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.2014 లో ఎన్నికల ముందు అవినీతి రూపు మాపుతా, జన్‌దన్ ఖాతాలో విదేశీ నల్ల ధనం డబ్బు ప్రజల ఖాతాలో వేస్తా, రెండుకోట్ల ఉద్యోగాలు సవంత్సరానికి ఇస్తామని చెప్పి అన్నీ వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు.మోసాలను భయట పడకుండా ఎన్నికల ముందు సెంటిమెంట్ రగిలిస్తూ పాకిస్తాన్, లేదా చైనా సరిహద్దు పంచాయితీ ముందుకు తెచ్చి రెండుసార్లు అధికారంలో కొచ్చిందన్నారు.చివరికి 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ మూడవసారి అధికారంలోకి రావాలని అయోధ్య రామయ్య మీదా భారం వేసి ప్రజలనెత్తి మీద అక్షింతలు వేసి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం ద్వారా నేరుగా దేశ ప్రధాని దేవుని పేరుతో రాజకీయం చేస్తున్నాడని దుయ్యబట్టారు.అందుకే దేశవ్యాప్తంగా ఇంటింటికి బీజేపీ ప్రభుత్వంపై చార్జిషీట్ వేస్తూ కరపత్రాల ద్వారా దేశంలోని కోట్లాది మంది కార్మిక, కర్షకులను సమ్మె సమరానికి సిద్ధం చేస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, దండావెంకట్‌రెడ్డి, ఎం.శేఖర్, వేల్పులవెంకన్న, ఎం.సైదమ్మ, శ్రీకాంత్, ఎం.రాంబాబు, జే.నర్సింహా రావు, వీరబోయినరవి, రణపంగ కృష్ణ, వి.సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.




సూర్యాపేటలో..

అదేవిధంగా దేశ వ్యాప్తంగా 16న జరిగే పారిశ్రామిక గ్రామీణ బంద్ లో కార్మిక, కర్షకులతో పాటు మున్సిపల్ కార్మికులు కూడ పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.స్థానిక మున్సిపల్ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ పారిశుధ్య కార్మికులు ఏండ్ల తరబడి పట్టణాలను పరిశుభ్రం చేస్తూ చాలీచాలని వేతనాలతో కుటుంబాలు గడవక మానసికంగా, ఆర్థికంగా వెనుకబడి అనారోగ్యానికి గురై మరణిస్తున్న పరిస్థితులు ఉన్నాయని అవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక నాయకులు లక్కపాక శివ, రేణుక, విజయ, నాగలక్ష్మీ, లంజపల్లీ సైదులు, బాబు, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: ఈనెల 16న జరిగే భారత్ బంద్ ను విజయవంతం చేయాలని అఖిల భారత రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పోటు లక్ష్మయ్య అన్నారు. స్థానిక ఇందిరా సెంటర్‌లో పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కామల్లనవీన్,కాకి అజయ్, నర్సింహారావు, నాగయ్య, నూకలచంద్రం, మేకలకనకారావు,ఎం.చందర్‌రావు, గుర్వయ్య పాల్గొన్నారు.

నూతనకల్ : 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె, గ్రామీణ భారత బంద్ ను జయప్రదం చేయాలని, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. డేవిడ్‌కుమార్ పిలుపునిచ్చారు.మండల పరిధిలోని చిల్పకుంట్ల నుండి మండల కేంద్రం వరకు నిర్వహించిన బైక్‌ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు పెద్దింటి రంగారెడ్డి, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు పోలేబోయిన కిరణ్ కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, పీడీఎస్‌యూ డివిజన్ కార్యదర్శి పిడమర్తి భరత్,మున్న అశోక్,ముప్పని సుదర్శన్ రెడ్డి,దగ్గుల మల్లయ్య,ముండ్ల మల్లయ్య,బాణాల వెంకట్ రెడ్డి,చీమల సోమయ్య,బిక్షి రవి, తొట్ల మల్లయ్య, పులుసు క్రాంతి,మణికుమార్, నగమల్లు, రాజు,మహేందర్,తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో...

'మన ఊరు మనబడి'పథకానికి నిధుల గండం..?

- బిల్లులు రాక..అప్పులు తీరక ఇబ్బంది పడుతున్న కాంట్రాక్టర్లు
- ఇప్పటికే చేసిన పనులకు అందని బిల్లులు
- రోజుల తరబడి కలెక్టర్ లాగిన్‌లోనే ఫైళ్లు
- అధికారుల చుట్టూ కాంట్రాక్టర్ల ప్రదక్షిణలు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

మన ఊరు- మనబడి పథకం కింద పలు పాఠశాలల్లో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లకు ఆర్థికఇబ్బందులు తప్పడం లేదు.చేపట్టిన పనులు పూర్తి చేసి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు బిల్లులు రాక.చేసిన అప్పులుకుప్పలుగా పేరుకుపోతుండడంతో వారంతా ఆందోళన చెందుతున్నారు. చిన్నచిన్న బిల్లుల కోసం విద్యాశాఖాధికారి, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పథకంలో భాగంగా జిల్లాలో 950 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా దీనిలో కార్పొరేట్ కు దీటుగా తీర్చి దిద్దడానికి 329 ప్రభుత్వ పాఠశాలలను నిర్ణయించారు.ఈ మేరకు రూ.117.31 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు.అదనపు తరగతి గదులు, ప్రహరీలు,భవనాలకు రంగులతో పాటు ఫర్నిచర్, విద్యుత్,తాగునీరు, డైనింగ్‌హాల్, కిచెన్ వంటి మౌలిక



న ద ం పా య ా ల ం

కల్పించాల్సి ఉంది.ఇప్పటి వరకు 49 పాఠశాలల్లో పనులు

పూర్తయ్యాయి.బహిరంగ మార్కెట్లో మెటీరియల్‌ధరలకు ఇంజినీర్లు రూపొందించిన అంచనా లకు పొంతన లేకపోవడంతో పనులు చేసేందుకు మొదట్లో కాంట్రాక్టర్లు ముందుకురాలేదు. దీంతో మెజార్టీ పాఠశాలల్లోని పనులను ఆయా గ్రామాల సర్పంచులు, పాఠశాల కమిటీ సభ్యులే చేపట్టారు. కొంతమంది అప్పు చేసి పనులు చేపట్టగా, మరికొంత మంది స్థానికంగా ఉన్న డీలర్ల వద్ద ఖాతా పద్ధతిలో మెటీరియల్ తీసుకొచ్చారు.పనులు పూర్తయి నెలలు గడుస్తున్నా.ప్రభుత్వం నుంచి బిల్లులు రాకపోవడంతో వారంతా ఆర్థికంగా ఇబ్బందిపడాల్సి వస్తోంది.

ఆసక్తి చూపని కాంట్రాక్టర్లు..

మన ఊరు- మనబడి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మొదటి విడతలో 950 ప్రభుత్వ పాఠశాలలను గుర్తించగా వీటిలో 329 పాఠశాలలో రూ.117.3 కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టారు. రూ.27.23 లక్షలకు లోబడి ఉన్న 99 పాఠ శాలల్లో ఇంజనీరింగ్ విభాగం ద్వారా పనులు చేప ట్టగా, వీటిలో ప్రస్తుతం 27 పాఠశాలల్లో పనులు పూర్తి చేశారు. మిగిలిన వాటిలో ఇప్పటికీ కొనసాగు తూనే ఉన్నాయి. రూ.27.23 లక్షలకుపైగా అంచనా వ్యయంతో టెండర్ ద్వారా పనులు చేపట్టారు. ధరలు గిట్టుబాటు కాకపోవడంతో ఈ పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ఆసక్తి చూపడం లేదు.కొన్నిచోట్ల ప్రారంభమైనా. మెజార్టీ పాఠశాలల్లో పెండింగ్‌లోనే ఉన్నాయి.కాంట్రాక్టర్లు ముందుకురాని ప్రాంతాల్లో ఏ విధంగా పనులు చేపట్టాలనే అంశంపై అధికారులు తర్జనభర్జన పడుతుండగా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడం,కోడ్ కారణంగా కొత్త పనుల ప్రారంభం నిలిచిపోవడం. కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం, ఇప్పటివరకు గ్రౌండింగ్ కాని పనులను నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేయడం తెలిసిందే. పేరుకుపోయిన బిల్లులు చెల్లిస్తే కానీ కాంట్రాక్టర్లు కొత్త పనులు చేపట్టే పరిస్థితి లేకపోవడంతో మౌలిక సదుపాయాల లేమితో ఆయా పాఠశాలల్లో చదువుతున్న నిరుపేద విద్యార్థులు ఇబ్బంది పడాల్సి వస్తోంది.

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు అరెస్టు

- 1.5 కిలోల గంజాయి పట్టివేత
- వివరాలు వెల్లడించిన ఎస్పీ రాహుల్‌హెగ్డే

నవతెలంగాణ-సూర్యాపేట



జాతీయ రహదారిపై గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను ఈనాడు ఆఫీస్ వద్ద గుర్తించి అదుపులోకి తీసుకుని 1.5 కేజీల గంజాయి సీజ్ చేసిన సంఘటన సోమవారం పట్టణంలో చోటుచేసుకుంది.వారిపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ ప్రకారం పోలీసులు కేసు నమోదు చేశారు.జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ అరెస్ట్‌కు సంబంధించిన వివరాలు వెల్లడించారు. రోషన్‌కుమార్ సింగ్, మురుగేష్,మొహమ్మద్ అంజద్‌లు తరచుగా హైదరాబాద్‌లో కలిసి గంజాయి తాగే వారు. తాగగా మిగిలిన గంజాయిని అమ్మి వచ్చిన డబ్బులు పంచుకొని జల్సాగా ఖర్చు పెట్టుకునేవారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పోలీసు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో భద్రాచలం ఏరియా నుండి గంజాయి తేవడం కష్టంగా ఉండడంతో రోషన్ కుమార్‌సింగ్ అరకు వెళ్లి 5 కిలోల గంజాయి ని కిలో రూ.10వేలకు కొని తీసుకొచ్చి హైదరాబాద్ లో కిలో రూ.15వేలకు విక్రయించాడు.కాగా మురుగేష్ ,మొహమ్మద్ అంజద్‌పాషా లు రోషన్ కుమార్‌సింగ్‌కి ఫోన్ చేసి తమకు గంజాయి కావాలని కోరగా రోషన్‌కుమార్‌సింగ్ తెచ్చిన 5 కిలోలో అమ్మిన దానిలో మిగిలిన 1.5 కిలోల గంజాయిని ఒక బస్తాలో వేసుకుని హైదరాబాద్ నుండి సూర్యాపేటకు వచ్చాడు.మురుగేష్ ,మొహమ్మద్ అంజద్ పాషాలు ఖమ్మం నుండి సూర్యాపేటకు వచ్చి వారంతా ఈనాడు ఆఫీసు ఎదురుగా గల రాజీవ్ పార్క్ వద్ద కలుసుకున్నారు. ఈ క్రమంలో నమ్మదగిన సమాచారంతో పోలీసులు వారిని పట్టుకొని విచారించగా వారి వద్ద 1.5 కేజీల గంజాయి లభించింది. దీంతో వారిని అరెస్టు చేసి గంజాయి ని స్వాధీనం చేసుకొని వారిపై ఎన్.డి.పి.యస్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేశారు.ముగ్గురు నిందితులపై పాత కేసులు ఉన్నాయి. నిందితుడు రోషన్ కుమార్‌సింగ్ 2023 లో భద్రచలం ఏరియా నుండి గంజాయి తెస్తుండగా కొత్తగూడెం పోలీసులకు దొరికి ఖమ్మం జైలుకు వెళ్లి వచ్చాడు.జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత గతంలో గంజాయి కేసులో జైలుకు వెళ్ళిన తెలనాగి మురుగేష్, మొహమ్మద్ అంజద్‌పాషాలతో కలిసి తిరిగి గంజాయిని అమ్మడం ప్రారంభిస్తు జల్సాలకు పాల్పడుతున్నారు. కేసులో బాగా పని చేసిన సిబ్బందికి రివార్డ్స్ అందిస్తామని ఎస్పీ ప్రకటించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, డీఎస్పీ నాగభూషణం,సీఐ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన టీఆర్ఎస్ పోరాటం

- ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

నవతెలంగాణ-హుజూర్‌నగర్



రాష్ట్రంలో టీఆర్ఎస్ అధికారంలో ఉన్నా..లేకున్నా నిరంతరం ప్రజల పక్షాన ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని ఎంపీ బడుగు లింగయ్య యాదవ్ అన్నారు.సోమవారం మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.సాగర్ ఆయకట్టు పరిధిలో పొలాలు ఎండుతున్నప్పటికీ కాంగ్రెస్ నాయకులలో చలనం రావడం లేదన్నారు. ఖమ్మం జిల్లా పాలేరు నీరు తరలించిన విధంగానే ఉమ్మడి నల్గొండ జిల్లాలో కూడా సాగునీటిని విడుదల చేసి అన్ని చెరువులు. కుంటలు నింపేలా భారీ నీటిపారుదల శాఖ మంత్రి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చర్యలు తీసుకోవాలన్నారు.గతంలో సాగర్‌లో డెడ్ స్టోరేజీ నీరున్నా వదిలి ఆయకట్టు రైతుల పంటలకు నష్టం వాటిల్లకుండా టీఆర్ఎస్ ప్రభుత్వం చూసిందన్నారు. నల్లగొండలో జరగబోయే సభను గురించి కాంగ్రెస్ నాయకులు భయపడుతున్నారని, సాగర్ ఆయకట్టుకు నీరు ఇవ్వాలని గ్రామ ప్రశ్నిస్తుంటే మేడిగడ్డ ప్రాజెక్టులో అవినీతి జరిగిందన కాంగ్రెస్ నాయకులు ప్రగల్భాలు పలుకుతున్నారని విమర్శించారు.


16న భారత్‌బంద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండలంలోని అమరవరం గ్రామంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ కోరారు.సోమవారం ఆ గ్రామంలో వ్యవసాయ కూలీల దగ్గరకు వెళ్లి సమ్మె కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు షేక్ సైదా, వ్యవసాయకార్మికులు తెనె సీతారాములు, తెనెలింగమ్మ, దూబవీరమ్మ పోసనబోయిన గోవిందమ్మ, పజ్జూరి కనకదుర్గ, సైదమ్మ, షేక్ బాలసైదులు, తెనె చిలకమ్మ లక్ష్మీ పాల్గొన్నారు.

నేరేడుచర్ల ఎస్సైగా అజ్మీరా రవీందర్‌నాయక్

నవతెలంగాణ-నేరేడుచర్ల



నేరేడుచర్ల మండల నూతన ఎస్ఐగా అజ్మీరా రవీందర్‌నాయక్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.వీఆర్ సూర్యాపేట నుండి బదిలీపై వచ్చారు.గతంలో మద్దిరాల మండలంలో పనిచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా బాధ్యతాయుతంగా నడుచుకోవాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా మెలగాలన్నారు.పట్టణ కేంద్రంలోని ట్రాఫిక్ సమస్యను సమూలంగా మారుస్తామన్నారు. గంజాయి మత్తు సేవించడం వంటి వాటిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ప్రస్తుతం నేరేడుచర్ల ఎస్సైగా కొనసాగిన పి. పరమేష్ మేళ్లచెర్వు మండలానికి బదిలీపై వెళ్లారు.

గరిడేపల్లి ఎస్ఐగా ఈటె సైదులు

వతెలంగాణ-గరిడేపల్లి



గరిడేపల్లి ఎస్ఐగా ఈటె సైదులు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ పసిరెడ్డి వెంకట్‌రెడ్డి నాగారం పోలీస్‌స్టేషన్‌కి బదిలీ కావడంతో ఆయన స్థానంలో సూర్యాపేట సీసీఎస్ నుంచి ఈటె సైదులు గరిడేపల్లి పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అందరి సహాయసహకారాలతో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు.కాగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సైదులుకు స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికింది.

మోతె ఎస్సైగా యాదవేందర్‌రెడ్డి

నవతెలంగాణ-మోతె



మోతే ఎస్సైగా యాదవేందర్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఇతను గతంలో నేరేడుచర్ల పాలకీడు ఆత్మకూరు ఎస్ కోదాడ టౌన్ పనిచేసి మోతెకు బదిలీ అయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలకు కృషి చేస్తానని తెలిపారు.

శాంతిభద్రతల కోసం అందరూ సహకరించాలి

నవతెలంగాణ-చిలుకూరు



మండలవ్యాప్తంగా శాంతిభద్రతల కోసం ప్రఒక్కరూ సహాయసహకారాలు అందించాలని ఎస్ఐ రాంబాబు అన్నారు.సోమవారం నూతన ఎస్ఐగా చార్జ్ తీసుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని 17 గ్రామాలలో శాంతిభద్రతల విషయంలో భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రశాంతవాతావరణంలో పండుగలు జాతరలు శుభకార్యాలు గణేశుడు నిమజ్జనం వంటి కార్యక్రమాలు పోలీసుల అనుమతితో నడుచుకోవాలని తెలిపారు. చట్టవిరుద్ధంగా ఎవరైనా నడుచుకుంటే అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్,శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
మంగళవారం | ఫిబ్రవరి 13, 2024 | www.navatelangana.com

విద్యార్థినుల మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్



ఎస్సీ బాలికల వసతి గృహంలో పదవ తరగతి విద్యార్థి నులు కోడి భవ్య, గాదె వైష్ణవిల ఆత్మహత్యలకు కారణమైన వారిని పట్టుకుని కఠినంగా శిక్షించాలని ధర్మ టీచర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, డిటిఓ నారాయణ రెడ్డిలకు సోమవారం వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ యూనియన్ జిల్లా కన్వినర్ ఎర్ర సుదాకర్ ,జిల్లా కో కన్వినర్లు సిహెచ్ యాదగిరి, డి భిక్షపతి, బి నాగార్జున, ఎం లింగస్వామి, పి మహేష్, పి సంధ్యారాణి, ఎన్ స్వామి లు పాల్గొన్నారు.

రాజాపేట ఎంపీడీవోకు సన్మానం

నవతెలంగాణ-రాజాపేట



రాజపేట ఎంపీడీవోగా విధులు నిర్వర్తించిన జ్ఞానప్రకాశరావును సోమవారం పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్ర తినిధులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, ఎంపీవో దినకర్, గ్రామపం చాయతీ కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆటోల అనుమతితో ఉపాధి గ్యారెంటీ

- ప్రభుత్వ విప్ బీర్లకు ఆటో కార్మికుల ధన్యవాదాలు

నవతెలంగాణ- యాదగిరిగుట్ట రూరల్

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం గుట్టపైకి ఆటోలను అనుమతించడం పట్ల ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు ఆటో కార్మికులు ధన్యవాదాలు తెలుపుతున్నారు. గత ఎన్నికల ప్రచారాల్లో భాగంగా స్థానిక ఆటో కార్మికులు పలువురు బీర్ల అయిలయ్య దృష్టికి ఈ విషయం తీసుకెళ్లగా తాను ఎమ్మెల్యేగా గెలుపొందితే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. హామీలో భాగంగా ప్రభుత్వ ఏర్పడిన రెండు నెలల్లోనే గుట్టపైకి ఆటోలను అనుమతించి తమ జీవితాల్లో వెలుగులు నింపాడని కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యేకు, జిల్లా మంత్రికి ఎన్నిసార్లు విన్నవించినా అంగీకరించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గుట్ట ఆలయం పూర్తయితే మరింత ఉపాధి దొరకుతుందని ఆశపడిన ఆటో కార్మికులకు గుట్టపైకి ఆటోలను నిషేధించే వార్త సుమారు 400 మంది ఆటో కార్మికులపై పిడుగులా పడింది. దీని కోసం ఎన్నో రోజులు ఆందోళనలు చేసిన విషయం వారు గుర్తు చేసుకున్నారు. ఆటోలను ఫైనాన్స్‌లో తెచ్చి రోజువారీ ఫైనాన్స్ డబ్బులుకూడా రాక ఆటోలను లాక్కెళ్లిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఆటో నడిస్తేనే గానీ కుటుంబాలు గడవక ఎంతో మంది కార్మికులు పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. తమ సమస్యలను గుర్తించిన స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఇంత త్వరగా సమస్యను పరిష్కరించడం పట్ల ఆటో కార్మికుల కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి.



ఆటోల అనుమతి మంచి నిర్ణయం : శివరాత్రి రాజు



కొండపైకి ఆటోలను అనుమతించిన బీర్ల ఐలయ్యకు ధన్యవాదములు. గతంలో కొండపైకి ఫ్రీ బస్సులు లేనప్పుడు ఆదాయం బాగా మిగులుబాటుగా ఉండేది. కానీ ఇప్పుడు పబ్లిక్ రద్దీగా ఉండే శని, ఆదివారాల్లో మినహా మిగిలిన టైం లో ఆదాయం అంతంత మాత్రమే వస్తుంది. ఆటోలను అనుమతించక ముందు ఆ మాత్రం కూడా ఆదాయం లేక తీవ్ర ఇబ్బందులుపడ్డాం. ఇప్పుడు ఉపాధి గ్యారెంటీ అనే నమ్మకం ఏర్పడింది.

అనుమతి లేక అప్పుల పాలయ్యాం : గూడూరు బాబు



ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారంలో మాట ఇచ్చిండు. మాట నిలబెట్టుకున్నాడు. కొత్త బస్టాండ్ గుండం దగ్గర కట్టడంతో గుట్టపై మార్గము ఆరు కిలోమీటర్లు వస్తున్నది. అంతకు ముందుకు పాత బస్టాండ్ నుండి పాత మార్గంలో రెండున్నర కిలోమీటర్లు మాత్రమే వచ్చేది. రెండు సంవత్సరాల ముందు రోజూ 1000 రూపాయలు వచ్చేది కానీ, గుట్టపైకి ఆటోలు నిషేధించిన తర్వాత 400 నుంచి 600 రూపాయలు మాత్రమే వస్తుంది. ఇప్పుడు గుట్టపైకి అనుమతి రావడంతో తమ బతుకుల్లో మార్పు వస్తుందన్న గ్యారెంటీ ఏర్పడింది.

ప్రజల దృష్టి మళ్లించేందుకే బీజేపీ సీఏఏ తీసుకువస్తుంది

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్

నవతెలంగాణ-చౌటుప్పల్



ప్రజల మధ్య అలజడి సృష్టించి, ప్రజలను విచ్ఛిన్నం చేయాలనే కుట్ర బీజేపీ చేస్తుందని, ఏనాడూ ప్రజా సమస్యల గురించి మాట్లాడని బీజేపీ సీఏఏను మళ్లీ తీసుకురావడమనేది ఎన్నికల ముందు ప్రజల దృష్టిని మళ్లించడమేనని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్ అన్నారు. సోమవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో ఇంటింటి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అక్రమ వలసదారుల పేరుతో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను వారి పూర్వీకుల వివరాలను అడిగి తెలుసుకోవడమనేది మైనార్టీ మతాలనే కాకుండా ఇతర ప్రజలను కూడా ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. గతంలో ఈ చట్టం రద్దుచేయాలని దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తంచేసి వెనక్కు కొట్టిన చట్టాన్ని తిరిగి కేంద్ర మంత్రి అమిత్‌షా ప్రజలకు సీఏఏను రుద్దే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రజల అభిప్రాయాలను గౌరవించకుండా కేవలం మైనార్టీ మతాల మీద పడి దాడులు చేస్తున్నారన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో రాష్ట్రాల హక్కులు హరించబడ్డాయన్నారు. రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలను నాశనం చేయాలని బీజేపీ కుట్ర చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్, నాయకులు ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు పాల్గొన్నారు.

16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె

- -గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయండి
- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్

నవతెలంగాణ-భువనగిరి



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఈ నెల 16న నిర్వహించనున్న గ్రామీణ బందును విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరు బాల్రాజ్ గౌడ్ కోరారు. సోమవారం స్థానిక సుందరయ్య భవన్‌లో కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. పదేళ్ల బిజెపి పాలన కాలంలో సామాన్యుల బతుకులు అధోగదిపాలయ్యాయని మోసపూరిత వాగ్దానాలతో ఎల్లకాలం ప్రజలను మభ్యపెట లేరన్నారు. మోడీ కార్మిక రైతాంగ, జా వ్యతిరేక విధానాలకు నిరసనగా కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సంయుక్త కిసాన్ మోర్చా పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని తెలిపారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న కార్మికుల 44 రకాల హక్కులని కాలరాసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని విద్యుత్ సవరణ బిల్లుని ఉపసంహరించుకోవాలన్నారు. రంగసంస్థలని కారు చౌకగా కార్పొరేట్ ఆదాని అంబానీ లాంటి బడా పెట్టుబడి దారులకు దేశ సంపదను అమ్మేస్తుందని, వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేసి ఈ స్కీముని పట్టణ ప్రాంతాలకు విస్తరించాలని 200 రోజుల పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేషం,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లుయాదగిరి జిల్లా కార్యదర్శి కొండమడుగునరసింహ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంటింటికి సీపీఐ(ఎం)

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



జిల్లా వ్యాప్తంగా నెలకొన్న అనేక ప్రజా సమస్యలను అధ్యయనం చేయడం కోసం కార్యాచరణ ఉద్యమ నిధికి విరాళాలను సేకరించడం కోసం ఇంటింటి సీపీఐ(ఎం) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ తెలిపారు. సోమవారం మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దశాబ్దాలు గడుస్తున్న ప్రభుత్వాలు మారుతున్న జిల్లా మౌలిక సమస్యల పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. హామీలు ఇవ్వడం పదేపదే ప్రజల్ని మోసగించడం పాలకులకు అలవాటుగా మారిందన్నారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ పాలన ఘాడి తప్పిందన్నారు. ప్రజాస్వామ్యాన్ని లౌకిక విలువలను ఫెడరల్ స్ఫూర్తిగా విఘాతం కలిగిస్తూ ఏ పక్ష విధానంతో నియంతృత్వం వైపు కొనసాగిస్తోందన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలి మోగిలేని భారాలు వేస్తూ కార్మిక, కర్షకులను కాలరాస్తోందన్నారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ మతోన్మాద రాజకీయ ఆర్థిక విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజలు ఐక్యంగా ఉండి ఓడించడం ఎంతో అవసరం ఉందన్నారు. యాదాద్రి జిల్లాలో మెడికల్ కాలేజీ పనులు మొదలు పెట్టలేదని జిల్లాలో కనీసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూడా నోచుకోలేదన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి కళాశాల కోసం పోరాటం చేసిన నాయకుల పైన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పీర్లపల్లి ముత్యాలు సిపిఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి మండల కార్యదర్శి వర్గ సభ్యులు రామచంద్రారెడ్డి మధు బుచ్చిరెడ్డి శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి గ్రామ నాయకులు గంగారెడ్డి బాత్క బిక్షపతి పాల్గొన్నారు .

మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి

భువనగిరి రూరల్ : కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకించి, వ్యవసాయ కూలీల, రైతుల, కార్మికుల హక్కుల కోసం ఈనెల 16 న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామీణ బంద్, సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. సోమారంఆసంఘం ఆధ్వర్యంలో అనాజిపురం గ్రామంలో గ్రామీణ గ్రామీణ బంద్, సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలోనిబీజేపీ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్రలో భాగంగా ప్రతి సంవత్సరము బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ కొత్త జీవోలు తెస్తూ ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీల సంఖ్యను తగ్గించేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. 16న నిర్వహిస్తున్న గ్రామీణ బంద్ సమ్మెలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు ఎదునూరు మల్లేశం, మండల అధ్యక్షులు బొల్లెపల్లి కిషన్, మాజీ సర్పంచులు బొల్లెపల్లి కుమార్, ఏదునూరి ప్రేమలత, నాయకులు అబ్దుల్లాపురం వెంకటేష్, ఏదునూరి వెంకటేష్, ముచ్చపతి బాలయ్య, కడారి కృష్ణ, బొల్లెపల్లి పరమేష్, పిట్టల వెంకటేశం ,ఎండి. అఫ్జల్, మైలారం శివ, గంగనబోయిన లక్ష్మి, గంగనబోయిన రాజు, తోటకూరి మల్లేశం, వెంకటస్వామిలు పాల్గొన్నారు.

ఎస్.లింగోటంలో అభివృద్ధి కార్యక్రమాలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామంలో వైస్. ఎంపీపీ ఉప్పు భద్రయ్యసింగిల్ విండో వైస్ చైర్మెన్ చెన్నగోని అంజయ్య రాష్ట్ర నాయకుడు బీమిడి ప్రదీప్ జీ, గ్రామ శాఖ అధ్యక్షులు చేవెళ్లి శివకృష్ణ చేతుల మీదుగా సోమవారం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో పలు సీసీ రోడ్ల డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేశారు.గ్రామంలో పలు అనారోగ్యం కారణాల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న గోద గోవర్ధన్,జెల్ల సూర్యనారాయణ,బొగ్గుల కిష్టయ్య కు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ జిల్లా,మండల,గ్రామ పార్టీ కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ ను విజయవంతం చేయండి. ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-భువనగిరి



భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్‌ను విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. ఈరోజు భువనగిరి జిల్లా కేంద్రంలోని కిసాన్ నగర్ లో ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న భయాన్ని పోగొట్టి వారిలో ఉన్న ప్రతిభని వెలికి తీయడం కోసమే ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 18న పట్టణంలోని శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాలలో ఈ జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 15 మండల కేంద్రాలలో ఒకేరోజు నిర్వహిస్తున్నామన్నారు.ఈ టాలెంట్ టెస్ట్ లో పాల్గొనేవారు 15వ తేదీ లోపు సంబంధిత ప్రధాన ఉపాధ్యాయుల వద్ద కానీ , ఎస్ఎఫ్ఐ జిల్లా లేక మండల కార్యాలయాలలో పరీక్ష ఫీజు రూ. 30 చెల్లించి పేరు నమోదు చేసుకోవాలన్నారు. సెల్ నెంబర్ 9912422334,7416296696 లలో సంప్రదించాలని కోరారు. విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్ కో కన్వీనర్ సిరికొండ భవ్య , నాయకులు కొండాపురం నవీన్ కుమార్ నాగేల్లి శివ, చేగోరి వేణు, లోడి మహేష్, పచ్చిమట్ల శివమణి, కనుగొని సాయి, తేజ, సిరిపురం నాగ శేషు పాల్గొన్నారు.

మోడీ విధానాలపై 16న దేశవ్యాపిత సమ్మె

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మోడీ కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాలపై దేశ వ్యాపితంగా ఈ నెల 16న కార్మిక సమ్మె,గ్రామీణ బంద్ నిర్వహించనున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం తెలిపారు.. సోమవారం సీఐటీయూ , వ్యవసాయ కార్మిక సంఘం అధ్వర్యంలో మోత్కూరు పట్టణంలోని రైస్ మిల్లుల వద్ద, ట్రాన్స్ పోర్ట్ అడ్డాల వద్ద సమ్మె కరపత్రాలు పంపిణీ చేసి సంతకాలు సేకరించారు. ఈ సంతకాల సేకరణలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బోల్లు యాదగిరితో కలిసి ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకువచ్చి యాజమాన్యాల దోపిడీకి చట్ట బద్ద అవకాశాన్ని విమర్శించారు. దేశ రైతాంగం మోడీ తెచ్చిన మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని పద మూడు నెలలుగా ఢిల్లీ రాజధానిని కేంద్రంగా చేసుకొని పెద్ద ఎత్తున పోరాడిన ఫలితంగా మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేస్తున్నామని ప్రకటించిన సందర్భంగా ఇచ్చిన అనేక హామీలను తుంగలో తొక్కారని గుర్తుచేశారు. దేశ వ్యాప్తంగా జరిగే కార్మిక పారిశ్రామిక సమ్మె ను, గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ మండల సిఐటియు కన్వీనర్ సామ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

తుర్కపల్లి : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ కూలీల, రైతుల, కార్మికుల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల 16 న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామీణ బంద్, సమ్మెను కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ పిలుపునిచ్చారు. సోమవారం ,సీఐటీయూ, రైతు సంఘం ,వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీల ఆధ్వర్యంలో సోమవారం మండలకేంద్రంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య, సీఐటీయూ మండల కన్వీనర్ తోటి వెంకటేశం, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు తలారి మాతయ్య, సీఐటీయూ నాయకులు గడ్డమీది నరసింహ, ఎం రాజు సంతోష్ గౌడ్ శ్రీనివాస్,శ్రీశైలం, హుస్సేన్, బాబు ,భరత్ ,మణి ,నరేష్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి : కేంద్ర బిజేపీ కార్పొరేట్ ,మతతత్వ విధానాలను వ్యతిరేకంగా ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కోరారు. సోమవారం.ఆత్మకూర్ మండల కేంద్రంలో సమ్మె - గ్రామీణ బంద్ పోస్టర్‌ను స్థానిక నాయకులతో కలసి అవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 సం.గడుస్తున్నా రైతాంగ ,కార్మిక,ప్రజల సమస్యలు పరిష్కరించలేదన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు రాదారపు మల్లేష్,సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం, సీనియర్ నాయకులు రచ్చ గోవర్ధన్, నాయకులు చెరుకు మల్లేశం,రైతు సంఘం నాయకులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, గొర్రెల కాపరుల సంఘం జిల్లా కమిటి సభ్యులు గునమోని స్వామీ,నాయకులు రేసు యాదిరెడ్డి, భారతమ్మ పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న మోడీ ప్రభుత్వం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ

నవతెలంగాణ-బీబీనగర్



దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఉడిగం చేస్తుందనిసీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా అన్నారు. సోమవారం నాడు మండల కేంద్రంలోని ఎస్, డి. ఉమర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈనెల 16న ప్రజా సంఘాలు నిర్వహిస్తున్న గ్రామీణ బంద్, సమ్మె కార్యక్రమానికి ఆ పార్టీ తమ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనేక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఉడిగం చేస్తున్నారని విమర్శించారు. భారత రాజ్యాంగంలోని పౌరులకు ఉన్న హక్కులను, రాజ్యాంగ విలువలను మౌలిక సూత్రాలను తుంగలో తొక్కి మనువాద మతోన్మాద విధానాలను అమలు చేయాలని కుట్రలు చేస్తున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రజా సంఘాలు నిర్వహిస్తున్న గ్రామీణ బంద్, సమ్మెను అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి పీర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సందేల రాజేష్, మండల కమిటీ సభ్యులు చింతల సుబ్బారెడ్డి, బాల బోయిన జంగయ్య, బండారు శ్రావణ్, యాదమ్మ, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చురుకైన పాత్ర పోషించిన ఎల్లయ్య

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి చురుకైన పాత్ర పోషించిన ఆకుల ఎల్లయ్య అకాల మరణం చెందడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని పార్టీ నాయకులు గడ్డం సిద్ధులు అన్నారు. ఆలేరుమండలం లోని కొలనుపాక గ్రామంలోని కాంగ్రెస్ సినియర్ నాయకులు ఆకుల ఏల్లయ్య మృతదేహనికి సోమవారం పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో చిరబోయిన రాజయ్య,ఆకుల సోమేశ్వర్ రావు,మల్ల సత్తయ్య,రాజబోయిన కొండల్,ఆకుల రాజు,దొంగల సోములు,సొంటెం రాజు,సోంటెం రాములు,చిల్క చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్ల పనుల పరిశీలన

నవతెలంగాణ-భువనగిరి



పట్టణం లోని శ్రీ పచ్చల కట్ట సోమేశ్వరా లయం దారిలో ఏర్పాట్లు చేస్తున్న విద్యుత్ స్తంభాలు , వైర్లు లైన్ల పనులను సోమవారం పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు కొల్లూరి రాజు, సోమేశ్వరాలయం మాజీ చైర్మన్ దేవర కొండ నరసింహ చారి, ఆలయ ప్రధాన అర్చకులు కప్పగంతుల నాగరాజు శర్మ మాయ ప్రభు, రవి సార్, పాల్గొన్నారు.

రహదారులపై వార సంతలు

- వాహనదారులకు ఇబ్బందిగా మార్కెట్
- రోడ్డుకు ఇరువైపులా కూరగాయలు పండ్ల విక్రయాలు
- మూత్రశాలలు,మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు లేక ఇబ్బందులు
- పట్టించుకోని పాలకులు,పోలీసులు

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలోని చీకటిమామిడి గ్రామంలో వారం అంగడి వాహనదారులకు తలనొప్పి తెచ్చిపెడుతోంది.నాలుగు రోడ్లను కలుపుకునే ప్రధాన చౌరస్తా లో సంత ఏర్పాటు చేయడంతో రోడ్లకు ఇరువైపులా ఉన్న దుకాణాల వద్ద జనం గుంపులు గుంపులుగా కొనుగోలు చేయాల్సిన పరిస్థితి.ముఖ్యంగా భువనగిరి, యాదగిరిగుట్ట,హైదరాబాద్, మూడు చింతల పల్లి కి వెళ్లే నాలుగు రోడ్లను కలుపుకుని ప్రధాన చౌరస్తాగా ఏర్పడి నిత్యం రద్దీగానే ఉంటుంది. భారీ వాహనాలు నిత్యం ప్రయనిస్తూనే ఉంటాయి ఇవే కాకుండా ఇటుక బట్టీలు,క్రషర్ మిల్లుల నుండి వచ్చే టిప్పర్ లారీలు కూడా అధిక స్పీడ్‌తో వచ్చి వెళ్తూ ఉంటాయి.ప్రతి సోమవారం రోడ్డుకి రువైపులా అంగడి ని నిర్వహిస్తుండడం వల్ల వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదని తల బాదుకుంటున్నారు. సోమవారం వచ్చింది అంటే చాలు ఇక వాహనదారులకు చుక్కలు కనిపిస్తున్నాయి. రోడ్లపై గుంపులు గుంపులుగా జానాలు చేరి కొనుగోళ్లు చేస్తుండటంతో మార్కెట్ అంతా సందడిగా మారి ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. వచ్చి పోయే వాహనాలకు అడ్డుగా వస్తుండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది. వాహనదారులకు దారి వదిలి సంతను ఏర్పాటు చేసుకోవాలని లేదా మార్కెట్ ను మరో చోటుకు మార్చాలని వాహనదారులు కోరుతున్నారు. .మండల కేంద్రం తోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో కొనసాగుతున్న వారసంతాలో జనం అధికంగా ఉండడంతో దొంగలు చేతులకు పని చెబుతున్నారు. కూరగాయలు, పలు వస్తువులు కొనుగోలు చేసే పనిలో నిమగ్నమైన ప్రజలు సెల్ ఫోన్లు, డబ్బులను దొంగలిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు వార సంతలకు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని మరోచోటకు సంతులు మార్చాలని ప్రజలు కోరుతున్నారు.

ఆదాయమున్నా...

చీకటిమామిడి సంతలో వ్యాపారం నిర్వహించినందుకు గాను పన్నులు వసూలు చేస్తారు. దీంతో గ్రామపంచాయతీకి ఆదాయం సమకూరుతింది. కానీ పంచాయతీ అధికారులు సంతలో ఎటువంటి సౌకర్యాలు కల్పించడం లేదు.ఇక్కడ కూరగాయలు, పండ్లు, చేపలు ఇతర వస్తువులు అమ్ముకునేందుకు స్థలం లేని కారణంగా రోడ్డుకు ఇరువైపులా వ్యాపారాలు కూర్చుని అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. అక్కడక్కడ ఆదాయం వస్తున్న వారాంతపు సంతలోను అభివృద్ధి చేస్తున్న ఇక్కడ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి.ఆయా సంతలు ఆ సౌకర్యాల మధ్య కొనసాగుతున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు.ఇప్పటికైనా స్పందించి వారాసంతపు సంతల్లో కలిసివస్తులు కల్పించాలని పలువురు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం- కూరగాయలు వ్యాపారి

బొమ్మలరామారం,చీకటిమామిడి సంతలకు వెళ్లి కూరగాయలు అమ్మకం చేస్తుంటాను. ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం.. ఎక్కడినుండో ఇక్కడికి వచ్చి కూరగాయలు అమ్ముతాము, కనీసం మహిళలకు మరుగుదొడ్లు ఇతర సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నాం. వారసంతపు సంతలో కనీస వసతులు కల్పించాలని కోరుతున్నాం..

కనీస వసతులు కల్పించాలి- పండ్ల వ్యాపారి

మండలంలో జరిగే ఏ సంతలో కూడా నీటి, మరుగుదొడ్ల ఇతర సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నాం, ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ వ్యాపారం చేసుకుంటున్నాం..

రోడ్డుపై ఇబ్బంది -నరసింహులు కూరగాయల వ్యాపారి

రోడ్డుపై వ్యాపారాలు చేస్తుండడంతో వానకు,ఎండకు, దుమ్ము ధూళికి ఇబ్బందులు పడుతున్నాం. ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. తమ దుకాణాల ముందు వ్యాపారాలు చేయొద్దని దుకాణదారులు అంటున్నారు.వారసంతలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం ఎక్కడైనా దూరంగా మార్చాలని కోరుతున్నాం.

వారసంతతో ఇబ్బంది -నందరాజ్ గౌడ్ చీకటిమామిడివాసి

మా ఊరిలో ప్రతి సోమవారం భువనగిరికి, యాదగిరిగుట్ట, హైదరాబాద్ ,మూడు చింతలపల్లి,కి వెళ్లే నాలుగు రోడ్లను కలుపుకున్న ప్రధాన చౌరస్తా పై వారసంతను నిర్వహిస్తుండడంతో ఇబ్బంది అవుతోంది.ఇళ్లకు వెళ్లాలంటే సమస్య ఎదురవుతోంది. అధికారులు ప్రజాప్రతినిధులు వారసంతకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | ఫిబ్రవరి 13, 2024 | www.navatelangana.com

...వో జ్ఞాన ప్రకాష్ రావు బదిలీ



నవతెలంగాణ-ఆలేరుటౌన్

స్థానిక ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు నల్లగొండకు బదిలీ అయ్యారు. బదిలీపై వెళ్తున్న ఆయన్ను పలువురు ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్ పిఏ జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి బొమ్మ కంటి బాలరాజు, చింతకింది రామానుజం , పలువురు జర్నలిస్టులు, ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, సహ ఉద్యోగులు పాల్గొన్నారు.

మండల పంచాయతీ అధికారిపై...



నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

మండలంలోని అక్కంపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గతంలో కుక్కలను సామూహికంగా చంపారన్న అభియోగంలో మండల పంచాయతీ అధికారి సరైన నివేదిక సమర్పించలేదని పిర్యాదు దారుడు గత నెలలో జిల్లా ఉన్నతాధికారులకు పిర్యాదు చేయగా వారి అదేశానుసారం సోమవారం డివిజనల్ పంచాయతీ అధికారి నర్సింగ్‌రావు అక్కంపల్లి గ్రామాన్ని సం... సంఘటనా స్థలాన్ని పరిశీలించగా అక్కడ కుక్కలకు సంబంధించిన ఎలాం... తెలిపారు.సంబంధిత నివేదికను పై అధికారులకు పంపానని తెలిపారు... వి.మోహన్‌రెడ్డి,మాజీ సర్పంచ్ కల్లూరి శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి రామచంద్ర...

...లది... ఆదాయం ప్రయివేటు వ్యక్తులది



చిన్న మేడారం

...వ్యవహరిస్తున్న ...కారులు

...లోని కుర్రారం చిన్న ...చి ప్రారంభమయ్యే సమ్మక్క ...న్య భక్తులకు నిర్వాహకులు ...0 ఏండ్ల నుంచి రెండేళ్లకు ...ండడంతో లక్షల మంది ...సొమ్ము ప్రైవేటు వ్యక్తులకు ...గుట్టు చప్పుడు కాకుండా ... రూపాయలు సొమ్ము ...వచ్చే భక్తుల జేబులు గుల్ల ...ర్ల నిర్వాహకులతో భక్తుల ...

...క్కించుకున్న గుత్తేదారులు ...కు రూ 20నుంచి 50 ...కొబ్బరి చిప్పల నిర్వహణకు ...పులిహోర అమ్మకం కోసం రూ. 62000 వేలు, మటన్ మరియు చికెన్ షాప్ నిర్వాహకులకు రూ. 90000 వేలు, పేలాలు అమ్ముకోవడానికి రూ 32000 వేలు ఇక మద్యం, బెల్లం టెండర్లలు లోలోపలే జరిగాయి.

ఏరులై పారనున్న మద్యం... అంతా సిండికేట్

జాతర అంటేనే మద్యానికి పెద్దపీట. ఎంఆర్పి రేటుపైఎంతైనా అమ్ముకోవచ్చని నిర్వాహకులు గుత్తేదారులకు తెలిపారు.ఇలా అనేక అక్రమాల ద్వారా నిర్వాహకులు లక్షలు సొమ్ము చేసుకుంటున్నారు.ఈ టెండర్ల మాయాజాలంపై అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. నిర్వాహకులు అధికారులు కుమ్మక్కైనట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మండలంలో జరిగే చల్లూరు,లక్ష్మక్కపల్లి జాతరలో నిర్వాహకులు ఉచితంగా అన్ని ఏర్పాట్లు చేస్తుండగా, ప్రభుత్వం అన్ని శాఖల సమన్వయంతో నిర్వహించే చిన్న మేడారం జాతరలో నిర్వాహకులు భక్తులను నిలువు దోపిడి చేస్తున్నారు.ఇకనైనా జిల్లా కలెక్టర్, దేవాదాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించి సామాన్య భక్తులు ఉచిత దర్శనం కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

గ్రామపంచాయతీలకు లేని ఆదాయం..

బూరుగుపల్లి, కుర్రారం గ్రామాల మధ్యన చిన్న మేడారం జాతర 30 ఏళ్ల నుంచి కొనసాగుతున్నది. 2 గ్రామ పంచాయతీల బ్లీచింగ్ పౌడర్, లైట్లు, సిబ్బందిని ప్రజలను జాతర సమయంలో సేవల కోసం వినియోగించుకుంటున్నారు. హుండీ ఆదాయం, టెండర్ల ద్వారా వచ్చిన ఆదాయం మాత్రం రెండు గ్రామ పంచాయతీలకు చిల్లి గవ్వ ఇవ్వకుండా నిర్వాహకులు పంచుకుంటున్నారు.

మొబైల్ రైతు బజార్ సేవలను ప్రజలు వినియోగించు...

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ- భువనగిరి రూరల్



మొబైల్ రైతు బజార్ సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి కోరారు. సోమవారం నాడు కలెక్టరేట్ ఆవరణలో "మొబైల్ రైతు బజార్" వాహనానికి ఆయన రిబ్బన్ కట్ చేసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు కూరగాయలు, ఆకుకూరలు కొనడానికి మొబైల్ రైతు బజార్ సేవలను వినియోగించుకోవాలని, మధ్య దళారుల ప్రమేయం లేకుండా రైతు నుండి ప్రజల వద్దకు తీసుకొచ్చే మొబైల్ రైతు బజారు సేవలను వినియోగించుకోవాలని, నాబార్డ్, వ్యవసాయ, ఉద్యాన శాఖల సమన్వయ సహకారంతో భువనగిరి రైతు ఉద్యానవన ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వారు ఈ మొబైల్ రైతు బజార్ లు నడపడం శుభపరిణామని, అన్నారు. రైతులను భాగస్వాములు చేసి మొబైల్ రైతు బజార్ సేవలను విస్తరించాలని ఆయన అధికారులకు సూచించారు తెలిపారు.మొబైల్ రైతు బజార్ ద్వారా అదనపు కలెక్టర్ స్వయంగా కూరగాయలు కొనుగోలు చేసారు. అనంతరం వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు కూరగాయలు, ఆకుకూరలు కొనుగోలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి సి హెచ్ కృష్ణా రెడ్డి, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి... శాఖ అధికారి శ్రీలక్ష్మీ, మొబైల్ ... పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను... అదనపు కలెక్టర్ భాస్కరరావు

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన... పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అద... జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్ట... ఆదేశించారు. సోమవారం నాడు ... సమావేశ మందిరంలో జరిగిన ప్ర... ప్రజల నుండి 34 దరఖాస్తులను స్వీక... శాఖ 24, జిల్లా పంచాయతీ అధికారి ... 2, మున్సిపాలిటీ, రోడ్లు భవనాల శా... ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి.ఈ కా... అధికారి పద్మజారాణి, జిల్లా అధికారు...

...వి కుటుంబాన్ని ఆదుకున్న పటేల్ రమేశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

ఇమాంపేట వద్ద ఉన్న కస్తూరిబా గురుకుల పాఠశాలలో ఆత్మహత్యకు పాల్పడిన దగ్గుపాటి వైష్ణవి కుటుంబాన్ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి పరామర్శించారు.సోమవారం స్థానిక ఇందిరమ్మకాలనీలో గల వారి నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి వైష్ణవి కుటుంబానికి ఆర్థికసాయం ...ారి కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ...ను,జానకిరామ్‌నాయక్,వల్దాస్ దేవేందర్, తండు శ్రీనుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

...ఖాతాలోకి మరో మున్సిపాలిటీ

...లిటీ హస్తగతం

...ప్రకాష్,వైస్‌చైర్‌పర్సన్‌గా



...రాజకీయ సమీకరణలో భాగంగా ... గత నెల జనవరిలోచైర్మెన్ ...విశ్వాస తీర్మానం పెట్టాలని స్వపక్ష ...వినతిపత్రం అందజేశారు.జనవరి ...చైర్మెన్‌పై అవిశ్వాస తీర్మానం ...కంతో చైర్మెన్,వైస్‌చైర్మెన్ల ఎన్నిక అనివార్యమైంది. దీంతో రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఈనెల ...11 గంటలకు నేరేడుచర్ల మున్సిపల్ చైర్మెన్, వైస్‌చైర్మెన్‌ను ఎన్నుకొనుటకు ఎన్నిక జరుపగా ...న్సిపల్ కౌన్సిల్‌లో 13 మంది సభ్యులు మాత్రమే హాజరయ్యారు.చైర్మెన్‌గా బచ్చలకూరి ... అలక సరిత సైదిరెడ్డిలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఎలక్షన్ అధికారి ... ప్రకటించారు.అనంతరం వారితో ప్రమాణస్వీకారం చేయించారు.దీంతో కాంగ్రెస్ ...ీ చేరింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ...నేజర్ అశోక్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు కొనతం చిన్నవెంకటరెడ్డి, రణపంగా నాగయ్య, షేక్ ...ారి సాయిరాం, కొదమగుండ్ల సరిత, భానోత్ లలిత, నూకల సుగుణ, బైరెడ్డి జితేందర్‌రెడ్డి, ...లోచన తదితరులు పాల్గొన్నారు.

మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను అప్పుల కుప్ప చేసారు

- విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను కేసీఆర్ అప్పుల కుప్ప చేసారని, సాగునీరు కోసం 2008 లో 600 కోట్లతో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి తో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఎస్ఎల్బీసీ సొరంగ మార్గం ప్రారంభించారని.90 శాతం పనులు జరిగిన సొరంగాన్ని నేటికి పూర్తి చేయలేదని నల్లగొండ మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సొరంగం పూర్తయితే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి పేరు వస్తుందనే దురుద్దేశంతోనే నిలిపివేశారని ఆరోపించారు. నల్గొండను దత్తత తీసుకుంటా అని చెప్పి ఒక్క హైదరాబాద్ రోడ్డు మాత్రమే వేశారని విమర్శించారు. నేటి కేసీఆర్ సభ కంటే ముందు గడియారం సెంటర్ లో 10 గంటలకు సమావేశాన్ని ఏర్పాటు చేసి గత ప్రభుత్వంలోని వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ చెప్పిందే చేస్తుందని,100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తాం అని చెప్పి ఇప్పటికే 2 క్యారంటీల అమలు జరిగిందని మరొక రెండు గ్యారంటీలను ఇదే నెలలో అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. కేసీఆర్ గతంలో నల్లగొండ జిల్లాకు ఇచ్చిన హామీలను మరచి మళ్లీ మాయమాటలు చెప్పడానికి వస్తున్నాడని విమర్శించారు. తెలంగాణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన అభివృద్ధి మాత్రమే నల్గొండ లో కనిపిస్తుందన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు అబద్ధ ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మెన్ రమేష్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మడి మోహన్ రెడ్డి,తిప్పర్తి మండలం అధ్యక్షులు జుకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్లు కరుణాకర్ రెడ్డి, జులకంటి ధనలక్ష్మి శ్రీనివాస్, మాజి కౌన్సిలర్ ఇంతియాజ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు షేక్ జహంగీర్ బాబా, సైదిరెడ్డి, వెంకన్న, రామకృష్ణ, నాగిరెడ్డి, షబ్బీర్ బాబా, శ్రీను, దాసరి విజయ్, అజయ్, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన మంచినీటితో ఆరోగ్యాలను కా...

- ఎస్పీ కార్యాలయంలో ఆర్ఓ వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించిన ఎ...

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది మినరల్ వాటర్ ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకొని స్వచ్ఛమైన మంచినీటితో ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు.సోమవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో సువెన్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్యానికి స్వచ్ఛమైన మంచినీరు అందించేందు... వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించామన్నారు.సువెన్ ట్రస్ట్ వారి సౌజన్యంతో ... అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ నాగేశ్వరరావు,ఏఆర్ అధన... నాగభూషణం,అర్వై నర్సింహ,ఆర్ఎస్సైలు, సీఐలు, ప్రెసిడెంట్ రామచందర్... ఆపరేషన్ కేవీ.శేషగిరావు, జనరల్ మేనేజర్ మెయింటెనెన్స్ పీజే.రాయు... సీహెచ్.వెంకటరెడ్డి, పిఆర్ఓ సైదులు తదితరులు పాల్గొన్నారు.

మోడీ కార్మిక, రైతు, ప్రజా ... విధానాలను వ్యతిరేకిం...



- 1...

సమే...

జయ...


నవతె...

ప్రభు... ప్రజా... కార్పో... వ్యతిరేకంగా ఈ నెల 16 న జరిగే దేశ వ్యాప్త కార్మిక సమ్మెను, గ్రామీణ బం... జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ మరియు రైతు సం... పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో కార్మిక సంఘాల ... ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ ... ఐఎన్ టీయూసీ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ, టీఎన్‌టీయూసీ సంఘాలు ... రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్ టీయూ ... జనార్ధన్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి యం డి ఇమ్రాన్, ఐఎన్ టీ... నర్సింహ,సీఐటీయూ నాయకులు నూకల భాస్కర్ రెడ్డి, టీఎన్‌టీయూసీ నా... ,ఎస్ కే ఎం జిల్లా కన్వీనర్ కొల్లూరి రాజయ్య ం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్... సం..కావస్తున్నా రైతాంగ కార్మిక,ప్రజల సమస్యలు పరిష్కరించలేదన్నారు, భార... ఆయేగా,విశ్వ గూరూ,మేకిన్ ఇండియా అంటూ మోసపూరిత ఆకర్షణ నినాదాల... లేదన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధాన... కాలరాస్తూ 12 గంటలు శ్రమదోపిడి చేసుకునేలా యజమాన్యాలకు అవకాశ... తీసుకువచ్చారని విమర్శించారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి ఏఐటీయ... రాములు, ఐఎన్ టియూసి నాయకులు సలాం, సీఐటీయూ నాయకులు ... నాయకులు కొంగరి సాయిరాం, టీఎన్ టీయూసి నాయకులు చిత్తర్ల శ్రీను అధ్య... ఈ కార్యక్రమం లో బిసి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కళ్ళెం కృష్ణ , ... సభ్యులు సామల శోభన్ బాబు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పెరబోయిన ... రాములు, చందు నాయక్, సత్తిబాబు, మాటూరి మల్లయ్య తదితరులు పాల్గొన్...

మహిళల డబ్బు బ్యాంకులో బలవంతంగా డిపాజిట్ ఎందుకు?

- కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తాం
- పావులా వడ్డీ రుణాలు ఎందుకు ఇవ్వడం లేదు
- ప్రతి మహిళకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి
- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



పొదుపు సంఘాల మహిళల సమస్యలపై సమగ్ర సర్వే నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్టు అఖిల భారత ప్రజా తంత్రం మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి, జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మీ అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలంలోని తడకమళ్ళ గ్రామంలో సర్వే నిర్వహించారు. అనంతరం సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొదుపు సంఘాల మహిళలు పైసా పైసా కూడబెట్టి దినదినం అభివృద్ధి చెందాలని ప్రయత్నాలు చేస్తుంటే బ్యాంకులో బలవంతంగా డిపాజిట్లు చేయించడం ఏమిటని, వెంటనే డిపాజిట్లు తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు పావులా వడ్డీ రుణాలు ఇవ్వకపోగా అధిక వడ్డీ వసూలు చేస్తున్నారని విమర్శించారు.మహిళలను లక్షాధికారులను చేస్తామన్న ప్రభుత్వాలు పొదుపు సంఘ మహిళల సమస్యలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రతి మహిళకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు.మహిళల పిల్లలకు స్కాలర్‌షిప్ సౌకర్యం గతంలో ఇచ్చేదని నేడు అది లేదని వెంటనే స్కాలర్షిప్ మంజూరు చేయాలన్నారు. ప్రతి గ్రామంలో సమ భావన సంఘాలకు బిల్డింగ్ నిర్మించి ఇవ్వాలన్నారు. జిల్లాలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నెలకొల్పారని మంచి నీరైన దొరకడం లేదు కానీ బ్రాండీ, విస్కీలు దొరుకుతున్నాయని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలను చైతన్యపరిచి బెల్ట్ షాపులు రద్దు అయ్యేవరకు పోరాడతామన్నారు. మునుగోడు తరహాలో బెల్ట్‌షాపులను రద్దు చేయాలని, ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. మహిళలపై అనేక పద్ధతులలో దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలు హత్యలు పెరిగిపోతున్నాయని, వాటిని నివారించేందుకు పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. మద్యం, గంజాయి, డ్రగ్స్ నియంత్రించడానికి జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చెనగాని సైదమ్మ, మంగమ్మ, లక్ష్మమ్మ రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

...కుల ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన



- కార్యచరణ ప్రకటించిన ఉపాధ్యాయులు
- సమస్యలు పరిష్కరించాలని 13న ప్రజాభవన్‌కు పయనం

నవతెలంగాణ-పెద్దవూర

మండల కేంద్రంలోని గిరిజన బాలుర గురుకుల ఉపాధ్యాయులు తమ సమస్యలను ... నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర గిరిజన ...ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు యం.ఉపేందర్ తమ జేఏసీ కార్యాచరణను ప్రకటించి ...న ఉపాధ్యాయులు తమ విధులలో పాల్గొంటూనే నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన ...ిన, ఉపాధ్యాయులు సామూహిక సెలవులు పెట్టి తమకు జరిగిన,జరుగుతున్న ...ళ్లి వినతిపత్రం అందజేస్తున్నట్లు తెలిపారు. 317 ట్రాన్స్‌ఫర్, ప్రమోషన్స్‌ఇచ్చిన తర్వాతనే ...యిన వారికి నియామక పత్రాలు నివేదించడం చేయాలని కోరారు. ఈ నెల 12 న ...ాలల్లో, కళాశాలలో అమలు చేశామన్నారు.మ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే ...తో, ఆశతో ఎదురు చూస్తున్నామని తెలిపారు. లేనియెడల తదుపరి కార్యాచరణను ఈనెల ... ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్‌రెడ్డి, రాష్ట్ర ట్రైటా జాయింట్ సెక్రెటరీ ...ార్యదర్శి వెంకట్ రెడ్డి, ట్రైటా లోకల్ యూనిట్ కార్యదర్శి తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు ...రుణశ్రీ, లక్ష్మీ చైతన్య, వినయ్‌కుమార్, లింగారెడ్డి, శీలం రవీందర్ పాల్గొన్నారు.

'యాదవులు ఐక్యంగ... ముందుకెళ్తే ఏదైనా సాధిం...

నవతెలంగాణ-చౌటుప్పల్



యాదవులు సంఘటితంగా, ఐక్యంగా ముందుకు వెళితే ఏదైనా సాధించే అవకాశం ఉంటుందని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల రాజేందర్‌యాదవ్ అన్నారు. సోమవారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని యాదవ సంఘంలో చౌటుప్పల్ డివిజన్ అఖిలభారత యాదవ మహాసభ సమావేశం మండల అధ్య... అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభ... యాదవుల అభ్యున్నతి, అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం పాటుపడాల... పథకాలు అందేలా ఆర్థిక, రాజకీయ, సామాజికంగా యాదవ జాతి బలోపేతవ... సోదరుడు కృషిచేయాలన్నారు. అనంతరం మండలవ్యాప్తంగా పల... ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా వర్కిం... అయోధ్యయాదవ్, గౌరవ అధ్యక్షులు ముక్కాంల దుర్గయ్యయాదవ్, నాయకుల... గుండెబోయిన వెంకటేశ్‌యాదవ్, నల్ల పర్వతాలుయాదవ్, ఆవుల యేసు, జాల... ఎర్రసాని సతీశ్, కొత్త పర్వతాలు, నల్ల గణేశ్, గుండెబోయిన ఇస్తారి, ఆవుల ఇస్తా... బక్కతట్ల యాదగిరి, పాక రమేశ్, మార్గం వెంకటేశ్ ఉన్నారు.

...విక్రయం పై చర్యలు తీసుకోవాలని వినతి



నవతెలంగాణ-పలిగొండ

మేజర్ గ్రామపంచాయతీలో సర్వే నెంబర్ 303 301,405,406,515 లలో గ్రామపంచాయతీకి సంబంధించిన స్థలాన్ని అక్రమంగా ఇతరులకు విక్రయించిన వారిపై గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగం పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్లో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి గర్దాస్ నరసింహ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో పది చోట్ల వెంచర్లు వెలిసినప్పటికీ గ్రామపంచాయతీకి వదిలాల్సిన ఖాళీ స్థలాలను స్వాధీనం చేసుకోకుండా స్థానిక పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని తెలిపారు గ్రామపంచాయతీలో గత ఐదు సంవత్సరాల నుండి ఒకే వ్యక్తిపై మూడు కోట్లు పైగా వివిధ అభివృద్ధి పనులకు ఎస్ టి ఓ నుండి డ్రా చేసి నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డట్లు ఆరోపించారు .స్థానిక మడిగెలకు అక్రమంగా వేళాలు వేసి రూ 50 లక్షల ...ాయాన్ని నష్టపరిచినట్లు తెలిపారు గ్రామపంచాయతీ నిధుల నుండి రైతు వేదిక స్మశాన ...టికి సంబంధించి అడ్వాన్స్ రూ పది లక్షల వరకు వాడుకుని తిరిగి గ్రామపంచాయతీ ...దని ఆరోపించారు. ప్రభుత్వ అనుమతి పొందకుండా రివిజన్ చేయకుండా చేసినట్లు ...కు ఖర్చు చేయించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ అభివృద్ధి చెందకుండా ...్వినియోగం పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యాభివృద్ధికి దివీస్ కృషి అభినందనీయం

నవతెలంగాణ-చౌటుప్పల్



విద్యాభివృద్ధికి దివీస్ కృషి అభినందనీయమని చౌటుప్పల్ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య అన్నారు. సోమవారం మున్సిపల్ పరిధిలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్, బాలుర జూనియర్ కళాశాలలో దివీస్ లాబోరేటరీస్ లిమిటెడ్ వారు ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. డాక్టర్ జయంత్‌కుమార్, డాక్టర్ సౌజన్య 376 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీచేశారు. అనంతరం మూడు లక్షల నాలుగువేల విలువ గల స్కూల్ బ్యాగులు, పాదరక్షలు, మెడిసిన్స్ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, కళాశాల కో-ఆర్డినేటర్ కృష్ణవేణి, స్కూల్ కో- ఆర్డినేటర్ రామకృష్ణ, మహ్మద్ అక్బర్, ముజీబ్ అస్రా, ఎమ్‌డి.ముజీబ్‌ఖాన్, దివీస్ సీఎస్ఆర్ ఇన్‌ఛార్జీ వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ, వైద్యులు పాల్గొన్నారు.

ఎదిగే కొద్ది ఒదిగి ఉం...

- ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ



ఎదిగికొద్ది ఒదిగి ఉండడం ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో ముఖ్యమైనదని అలాంటి వారు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అన్నారు.సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో జే వెంకటేశ్వరరావుకు సన్మానకార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ఉద్యోగరీత్యా ప్రతి ఒక్క ఉద్యో... మన్నారు.ఎంపీడీవో వెంకటేశ్వరరావు తన పదవి కాలంలో మండలంలో ప్రతి ... గుర్తు చేశారు. రాష్ట్రస్థాయి అవార్డులో మర్రిగూడ మండలం ఎన్నిక కావడాని... ఎంతో ఉన్నదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బక్క శ్రీని... సయ్యద్ యాకూబ్, ఏపీఓ వెంకటేశం, ఇన్‌చార్జి ఎంపీ ఓ యూసుఫ్,గ్రామ... ఉపాధిహామీ సిబ్బంది,కార్యాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్...

మహిళా పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉత్తమ సామాజిక సేవలను అందించిన వారికి రాష్ట్రస్థాయిలో అవార్డుల ఎంపిక కోసం మహిళా సాధికారత సాంఘిక, సామాజిక సేవలను పెంపొందించిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను gsr-cw@gmail.com ద్వారా లేదా WCD, SC ఇంటి నెంబర్ 8-3-222 వెంగల్ రావు నగర్, మధుర నగర్ మెట్రో స్టేషన్, అమీర్ పెట్ హైదరాబాద్ 500038 కు ఈనెల 20వ తేదీ లోపు పంపాలని తెలిపారు.

బంగారం చోరీ

నవతెలంగాణ - చిట్యాల టౌన్

మహిళ మెడలో బంగారం చోరీ జరిగిన సంఘటన సోమవారం పట్టణకేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...చిట్యాల పట్టణానికి చెందిన దేశగోని బాల నర్సమ్మ సోమవారం సంస్థాన్ నారాయణపురం నుండి చిట్యాలకు వచ్చేందుకు చౌటుప్పల్‌లో బస్సుకుంది. చిట్యాల బస్‌స్టాండ్‌లో మధ్యాహ్నం ఒంటిగంట 30 నిమిషాలకు దిగింది. అదే సమయంలో ఇద్దరు వ్యక్తులు పురుషుడు ,మహిళ ఆమె వద్దకు వచ్చి మీ ఇంటి దగ్గర దింపుతామని చెప్పి స్కూటీ పై ఎక్కించుకున్నారు. హైదరాబాద్ రోడ్డులో గల బోడపట్ల బాయి దగ్గర తీసుకుపోయి ఆమె మెడ మీద ఉన్న రెండు తులాల నల్లపూసల గొలుసు లాక్కొని ఆమెను అక్కడే వదిలిపెట్టి వెళ్లిపోరారు. ఆ సమయంలో దశమి కంపెనీలో పనిచేస్తున్న దేశగోని పద్మ కు విషయం చెప్పగా ఈ విషయంపద్మ ,బాల నరసమ్మ కుటుంబ సభ్యులకు తెలిపింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపారు.

పారిశుధ్యం పక్కాగా జరగాలి



- అదనపు కలెక్టర్ సీహెచ్.ప్రియాంక

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో పారిశుధ్య పనులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ సీహెచ్.ప్రియాంక అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఏ. వెంకట్‌రెడ్డితో కలిసి దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పారిశుధ్య పనులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్ తయారు చేసి వేసవిలో తాగునీటి కొరత రాకుండా చూడాలన్నారు.హరితనాటిన మొక్కలకు నీటి వసతి కల్పించాలని సూచించారు. గ్రామాల్లో జ్వరాలు, ఇతర వ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. ప్రజావాణిలో వివిధ భూ సమస్యలకు సంబంధించి 17 దరఖాస్తులు వచ్చాయని అలాగే ఇతర శాఖలకు సంబంధించి 26 దరఖాస్తులు మొత్తం 43 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు.ప్రజావాణిలో ప్రజలు అందించిన దరఖాస్తులను సంబంధితశాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏడీఏ రామారావునాయక్, డీఈఓ అశోక్, డీడబ్ల్యూఓ జ్యోతిపద్మ,డీటీడీఓ శంకర్ పాల్గొన్నారు.

గ్రామీణ మహిళలకు అందని మహాలక్ష్మి



- లబ్దిపొందని మహిళలు.. అదనంగా ఆర్థికభారం
- బస్సులు రాని ఊర్లకు బస్సుషెల్టర్లు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు ప్రారంభించిన మహాలక్ష్మి పథకం వల్ల రాష్ట్రవ్యాప్తంగా మహిళలల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. కానీ మండలంలోని మూడు, నాలుగు గ్రామాలు మినహా మిగిలిన గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడంతో 26 గ్రామాలలోని ఏ గ్రామ మహిళలకు ఆ భాగ్యం కలగడం లేదు. పదేండ్ల క్రితం వరకు రోడ్డు సౌకర్యం సరిగా లేదనే సాకుతో ఆర్టీసీ అధికారులు గ్రామీణ ప్రాంతాలకు బస్సులు నడిపేవారు కాదు. కానీ, స్వరాష్ట్రం ఏర్పడ్డాక గత ప్రభుత్వ హయాంలో దాదాపుగా ప్రతి మారుమూల పల్లెకూ బీటీ రోడ్లు నిర్మించి రవాణా సౌకర్యాలను మెరుగుపర్చారు. కాగా మండలంలోని కొన్ని గ్రామాలకు మోడల్ స్కూల్ విద్యార్థుల కోసం కేవలం ఉదయం, సాయంత్రం మాత్రమే బస్సు అందుబాటులో ఉంటున్నది. పాఠశాలలకు సెలవులు ఉన్న రోజుల్లో ఒక్క బస్సు కూడా నడపడం లేదు. ఆయా రూట్లలో విద్యార్థులతోపాటు ప్రయాణికులు నిత్యం వందల సంఖ్యలో వివిధ పనుల కోసం మండల కేంద్రానికి, జిల్లా కేంద్రానికి, హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు వెళ్తుంటారు గ్రామాల్లోకి ఆర్టీసీ బస్సులు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు.మహాలక్ష్మీ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఉచితంగా ప్రయాణిస్తుండగా, మండలవాసులు నేటికీ డబ్బులు చెల్లించి ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించాల్సి వస్తుందని దీంతో ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

బస్సులు రాని ఊర్లకు బస్సుషెల్టర్లు

మండలంలోని గాజులమల్కాపురం, చీదెళ్ళ, అనంతారం, తంగెళ్లగూడెం, బ్రిడ్జి అన్నారం లాంటి గ్రామాలకు అసలు బస్సు సౌకర్యం లేక పోగా గత ప్రభుత్వ హయంలో బస్సు షెల్టర్లను నిర్మించారు. బస్సులు రాని ఊర్లకు బస్సు షెల్టర్లు నిర్మించడంతో బస్సు షెల్టర్లు నిర్మాణం పూర్తయిన తర్వాత బస్సులు వస్తాయేమో అని తదితర గ్రామాల ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. కాని నిర్మాణం పూర్తైనా బస్సు షెల్టర్లు ప్రారంభించక పోవడంతో తమ గ్రామాలకు బస్సు ఎప్పుడు వస్తుందో అని నిరుత్సాహపడుతున్నారు.

నాలుగు కిలోమీటర్లు నడుస్తున్నాం

శోభ(లింగాల)

రోడ్లు బాగున్నా.. బస్సు సౌకర్యం లేక 4 కిలోమీటర్లు కాలినడకనే మాకు దిక్కు. నుంచి రోడ్డు వరకు నడిచి వెళ్లి అక్కడి నుంచి బస్సు, ఆటోల్లో ప్రయాణిస్తున్నం.

మా గ్రామాలు మహారాష్ట్ర పరిధిలో ఉన్నాయా?

శ్రీజ(నాగులపహాడ్)

మా గ్రామాలేమైనా మహారాష్ట్ర పరిధిలో ఉన్నాయా?, మాకు మా గ్రామం నుండి ఆర్టీసీ బస్సులలో మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా ప్రయాణించాలని ఉండదా?, మా గ్రామానికి బస్సు ఎందుకు నడిపించడం లేదు.

బస్సు సౌకర్యం కల్పించాలి

విమల(నారాయణగుడెం)

మా ఊరికి బస్సు సౌకర్యం లేక ప్రైవేటు వాహనాల్లో ప్రయాణిస్తున్నాం. అన్ని గ్రామాల్లో మహిళలు ఉచితంగా బస్సు ఎక్కుతున్నారు. మాకేమో బస్సే రాకపోవడంతో చాలా ఇబ్బందవుతుంది.పొద్దున, సాయంత్రం బస్సు వేస్తే మహిళలు, ఉద్యోగులు, విద్యార్థులకు మంచి ఉపయోగకరంగా ఉంటుంది.

కేసీఆర్ సభను అడ్డుకుంటాం



- ఏ మొహం పెట్టుకొని నల్లగొండకు వస్తున్నారో చెప్పాలి
- సభకు వెళ్లవద్దని ప్రజలకు విజ్ఞప్తి

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్లగొండ జిల్లా కేంద్రంలో మంగళవారంజరిగే కేసీఆర్ సభను అడ్డుకుంటామని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్‌నాయక్ చెప్పారు. సోమవారం స్థానిక రాజీవ్‌భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కృష్ణాజలాల విషయంపై నల్గొండ జిల్లా కేంద్రంలో బహిరంగసభ నిర్వహించడం ప్రజలను మోసం చేయడమేనన్నారు.పదేండ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ జిల్లాలోని నక్కల గండి సొరంగ మార్గం, ఎస్ఎల్‌బీసీ, డిండి ఎత్తిపోతల పథకం, పాలమూరు రంగారెడ్డి పథకం పనులను పూర్తి చేస్తామని కుర్చీ వేసుకుని పనులు చేయిస్తానని ప్రజలకు చెప్పి మోసం చేశారని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక కనీసం నల్గొండ జిల్లా మొహం కూడా చూడలేదని విమర్శించారు. తన హయాంలోనే కృష్ణాజిల్లాలను ఆంధ్రకు తాకట్టు పెట్టిన కేసీఆర్‌ఆ నెపాన్ని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై నెట్టేందుకు ప్రయత్ని స్తున్నాడని ఆరోపించారు.మునుగోడు నియోజకవర్గ ప్రజలకు సురక్షిత మంచినీరు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేన్నారు. జిల్లా ప్రజలకు మోసం చేసిన కేసీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పిన తర్వాతనే జిల్లాకు రావాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల అమలు కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని, ఇప్పటికే రెండు పథకాలు అమల్లోకి వచ్చాయని, మరో రెండు పథకాలు క్యాబినెట్ తీర్మానించిందని చెప్పారు మిగిలిన రెండు హామీలు కూడా త్వరలోనే అమలు చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. అధికారంలోకి వచ్చి వంద రోజులు కాకముందే కాంగ్రెస్ ప్రభుత్వంపై టీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడంసరికాదన్నారు. కెసిఆర్ సభను అడ్డుకోవడంతోపాటు నిరసన కార్యక్రమాలు చేపట్టను న్నట్టు తెలిపారు. కెనియోజవర్గంలో మంజూరైన లిఫ్టును పూర్తి చేయించలేదని కమీషన్లపైనే ఎక్కువ దృష్టి పెట్టారని ఆరోపించారు.టీఆర్ఎస్‌ను ప్రజల భూస్థాపితం చేస్తారని చెప్పారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, నాయకులు పొదిల శ్రీనివాస్, అర్జున్, తలకొప్పుల సైదులు, నర్సింహారావు, పోలగాని వెంకటేష్ గౌడ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



నిరుద్యోగ సమస్యను పెంచి పోషిస్తున్న మోడీ ప్రభుత్వం

- సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

నవతెలంగాణ-నల్లగొండటౌన్

దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరిగిపోతున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉద్యోగాల కల్పనలో నిర్లక్ష్యం వహిస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ఆరోపించారు. సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన ఏఐవైఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగామాట్లాడుతూ యువతరం దేశానికి ఇంధనం, ప్రగతికి రథచక్రం లాంటిదన్నారు. చరిత్రలో ఏ మార్పు సంభవించినా అది ఉరకలెత్తే యువతవల్లే సాధ్యమన్నారు. అలాంటి యువశక్తి నిర్వీర్యమౌతున్నదన్నదని ఆవేదన వ్యక్తంచేశారు. దేశంలో మోడీ అధికారంలోకి వచ్చిన తరువాత దాదాపు 16 శాతం నిరుద్యోగం పెరిగిందన్నారు. యువతలో సామర్థ్యం ఉన్నప్పటికీ చదువుకు తగ్గ ఉద్యోగాలులేక నానా అవస్థలు పడుతున్నారన్నారు. పెద్ద పెద్ద ప్యాకేజీల గురించి ఊదరగొడుతున్నా, నిజానికి అలాంటి వేతనాలు పొందుతున్నవారి సంఖ్య మూడు శాతానికి మించిలేదన్నారు. విభజించు పాలించు అనే నినాదంతో పబ్బం గడపాలనే మోడీ దుష్ట నీచ రాజకీయాల కు, మత రాజకీయాలకు వ్యతిరేకంగా భారతదేశ యువత ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైనదని అన్నారు.ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారివెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు ఓలమాల ఆంజనే యులు, ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ షరీఫ్ నవీన్, మల్లేష్, నాయకులు కొండల్, శంకర్, నరేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

డీడీలు కట్టిన యాదవులకు వెంటనే గొర్రెలు పంపిణీ చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలోని నాగారం మండలం ఈటూరు గ్రామం నుండి గొల్ల కురుమల యాదవులకు డీడీలు కట్టిన ప్రతి ఒక్కరికి రెండో విడత గొర్రెల పంపిణీ కొనసాగించాలని తెలంగాణ గొర్రెల మేకల పెంపకదారులసంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీ) సిహెచ్ ప్రియాంకకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని ఆశతో భార్యల మెడలోని పుస్తెలతాలు బంగారం బ్యాంకులలో తాకట్టుపెట్టి ఇచ్చారన్నారు. గ్రామంలో 130 మంది ఒక్కొక్కరు రూ.43.750 చొప్పున సూర్యాపేట జిల్లాలో 16,900 మంది లబ్దిదారులు గొర్రెల కోసం డీడీలు కట్టి నెలలు తరబడి ఎదురుచూస్తున్నా గొర్రెల పంపిణీ చేయకపోవడం దుర్మార్గమన్నారు.గొర్రెలు పంపిణీ చేయలేదని గత ప్రభుత్వానికి గొల్ల కురుమలు బుద్ధి చెప్పారని, అదే పద్ధతిలో ఈ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తే రేపు జరగబోయే ఎంపీ ఎలక్షన్‌లో గొల్ల కురుమలు అందరు బుద్ధి చెప్పుతామని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్ అకౌంట్‌లో డబ్బులు జమ చేశారని, వాటిని యాదవులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు ఉపాధ్యక్షులు కార్యదర్శి జిల్లా సహాయ కార్యదర్శి కోడి ఎల్లయ్య, కడారి ఐలయ్య, కడారి అంజయ్య, కన్నెబోయిన చంద్రమౌళి, చిల్లరి సోమన్న, శీల మల్లమ్మ, శీలంఅనిత, నడిపెల్లి శ్రీను,కన్నబోయిన ఐలయ్య, పరశురాములు, మహేష్, లింగయ్య, పుల్లయ్య, సోమన్న, వెంకన్న, రవి,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



సృజనాత్మకశక్తిని వెలికితీసేందుకే చెకుముకి టాలెంట్‌టెస్టు

- బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్

నవతెలంగాణ-తుంగతుర్తి



పాఠశాలస్థాయిలో విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు చెకుముకి టాలెంట్‌టెస్ట్ ఎంతో ఉపయోగపడుతుందని మండల కేంద్రంలోని తెలంగాణ బాలుర గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ అన్నారు.సోమవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర స్థాయి చెకుముకి(ఫిబ్రవరి 9 నుండి 11 వరకు జనగాంలో నిర్వహించిన)పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించేందుకు,వారిలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీయడానికి,శాస్త్రీయ ఆలోచన,పరిశీలన,శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి,శాస్త్రవేత్తలుగా ఎదగడానికి,సైన్స్ అధ్యయనాన్ని ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు.దేశ భవిష్యత్‌ను నిర్ణయించేది భావి భారత పౌరులేనని వారిలో సానుకూల దృక్పథం,దృఢసంకల్పం కల్పించి పోటీ పరీక్షలకు సంసిద్ధం చేయడంలో మాపాఠశాల ఉపాధ్యాయ బృందం కృషి వెలకట్టలేనిదన్నారు.ఈ మేరకు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి రెండో స్థానంలో నిలిచిన 10వ తరగతి విద్యార్థి రామ్‌శంకర్,9వ తరగతి విద్యార్థి సాయి రెడ్డి,8వ తరగతి విద్యార్థి యశ్వంత్‌లను ప్రిన్సిపాల్ తో పాటు ఏటీపీ కృష్ణవేణి,ఉపాధ్యాయ బృందం నాగమణి,శ్రీనివాస్ రెడ్డి,వంశీకృష్ణ అంజయ్య,శేఖర్ రెడ్డి,నరసింహ, సైదులు,సంతోష్,ఆదిరెడ్డి, ఉపేందర్, శ్రీనివాస్,సుధాకర్,రాజశ్రీ,మణిత, కళ్యాణి,అలేఖ్య,షాహిన్, మహేందర్,గణేష్,రవీందర్, శ్రీనివాస్,ఉప్పలయ్య,సురేష్‌లు ఘనంగా సన్మానించడంతో పాటు అభినందించారు.

నేడు బీఆర్ఎస్ కృష్ణా జలాలపై నల్గొండ బహిరంగ సభ అడ్డుకుంటామన్న కోమటిరెడ్డి బ్రదర్స్

నవతెలంగాణ-భువనగిరి

కృష్ణా జలాలపై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో తెలంగాణ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని, దాన్ని వివరించేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 13నచలో నల్లగొండ సభ మంగళవారం ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ ప్రకటించింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుతో ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లా ప్రజలు నష్టపోతారని, జంటనగరాలకు తాగునీటి ఇబ్బందులు వస్తాయని అన్నారు. ఈ సభ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఉద్యమానికి సిద్ధమయింది. నీటిలో వాటా కోసం తో పాటు ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలు, పార్టీ ఉనికీ నీ మరింత పెంచి ఈ సభ ద్వారా కార్యకర్తల్లో మనోధైర్యం నింపాలని ప్రణాళిక రూపొందించింది. సభ కోసం అన్ని ఏర్పాట్లు చేయడంతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి పెద్ద ఎత్తున జన సమీకరణకు కృషి చేస్తున్నారు. మా నీళ్ల మాకేనని పోరు తెలంగాణ తెలంగాణ ఉద్యమంలో నిర్వహించిన పాటల హోరు ఈ సభ ద్వారా మరోసారి ప్రజలకు వినిపించడానికి వారిలో ప్రత్యేక తెలంగాణ స్ఫూర్తి అభివృద్ధి పేరుతో తీసుకురావడానికి బీఆర్ఎస్ కృషి చేస్తుంది. మాజీ మంత్రి ప్రస్తుత సూర్యాపేట శాసనసభ్యులు జగదీశ్వర్ రెడ్డి తోపాటు బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే లందరూ ఏకతాటిపైకి వచ్చి సభను విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నారు. నాటి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని తిరిగి నింపి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని చూస్తున్నారు . నాయకులంతా సభ వేదిక ప్రజా సమీకరణ పై దృష్టిపెట్టారు. బీఆర్ఎస్ట రాష్ట్రంలో ఓడిపోయిన తర్వాత ఏర్పాటు చేయనున్న పెద్ద బహిరంగ సభ ఇది. దీని ద్వారా పక్కకు మరోసారి బీఆర్ఎస్ యొక్క ప్రజాబలాన్ని చూపెట్టాలని చూస్తుంది. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఉమ్మడి నల్గొండ జిల్లా రెండు స్థానాలను కైవసం చేసుకోవడానికి నీటి ఉద్యమాన్ని ఎంచుకుంది.

అడ్డుకుంటాం కోమటిరెడ్డి బ్రదర్స్

పదేండ్ల బీఆర్ఎస్ పరిపాలనలో ఈ రాష్ట్రంలో ముఖ్యంగా దక్షిణ తెలంగాణలోని నల్గొండ జిల్లానాగార్జునసాగర్ ప్రాజెక్టుతో ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లా ప్రజలు తీవ్రంగా నష్టపోయే విధంగా ప్రభుత్వం నీటి ప్రాజెక్టుల పట్ల అలసత్వం ప్రకటించిందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,ఆయన తమ్ముడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా సాగునీటి ప్రాజెక్టుల పట్ల నిధులు కేటాయించడంలో విఫలమైనారని అందుకే జిల్లాలో బీఆర్ఎస్‌కు ప్రజలు ఓట్లు వేయలేదన్నారు. ఆదివారం నల్గొండ కేంద్రంలో కోమటిరెడ్డి వెంకటరెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి బీఆర్ఎస్ నల్గొండ సభ పై తీవ్ర విమర్శలు చేశారు. కేసీఆర్ ఏ మొహం పెట్టుకొని నల్గొండకు వస్తున్నారని ప్రశ్నిస్తున్నారు . సభలు అడ్డుకుంటామని, దిష్టిబొమ్మలతో నిరసన తెలుపుతామని హెచ్చరించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చండూరులో ఏర్పాటు చేసే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాకు సాగునీటి ప్రాజెక్టుల విషయంలో తీరని అన్యాయం చేసిన బీఆర్ఎస్ సభను బహిష్కరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దీంతో కాంగ్రెస్ ,బీఆర్ఎస్ నేతల మధ్య విమర్శలకు సభ వేదిక కానున్నది.

రోగుల రుగ్మతను తొలగించేందుకు నిజంగా డాక్టర్లు పనిచేస్తారు

- నల్ల బ్యాడ్జీలతో నీలగిరి ఐఎంఏ నిరసన

నవతెలంగాణ-నల్గొండటౌన్



మంచి మనసుతో పేషెంట్స్ యొక్క ప్రాణాలను కాపాడటానికి మనోధైర్యంతో ఉన్నప్పుడే సమాజంలోని రోగుల యొక్క రుగ్మతను తొలగించే విధంగా డాక్టర్లు పనిచేస్తారని ఐఎంఏ నీలగిరి అధ్యక్షులు డాక్టర్ అనిత రాణి తెలిపారు. ఆదివారం కామారెడ్డి గవర్నమెంట్ హాస్పటల్లో జరిగిన సంఘటన డాక్టర్స్ మనోధైర్యాన్ని నశింప చేసే విధంగా ఉందంటూ పేర్కొంటూ సోమవారం జిల్లా కేంద్రంలో వీధుల్లో ఉంటూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శానిటేషన్ సిబ్బందిచేయాల్సిన పని డ్యూటీ డాక్టర్ చేయాలని, సూపరిటెండెంట్ చేయాలనే కోణంలో ఆలోచించి హాస్పిటల్లో డ్యూటీలో ఎగ్జామినేర్ గా ఉన్న డాక్టర్‌ను సస్పెండ్ చేయటం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఎవరైతే శానిటేషన్ సిబ్బంది ప్రైవేట్ ఏజెన్సీ ఉన్నారో వాళ్ళకి సరైన మార్గదర్శకాలు ఇవ్వాలని, సిబ్బందిని అపాయింట్ చేసి హాస్పటల్ హాస్పిటల్ యొక్క పరిశుభ్రతను మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ డాక్టర్ సిహెచ్ పుల్లారావు, నీలగిరి ప్రధాన కార్యదర్శి డాక్టర్ రమేష్, కోశాధికారి డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి, డాక్టర్ వసంతకుమారి, ఏవి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైష్ణవి మృతిపై విచారణ జరిపించాలి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

సూర్యాపేట మండలం ఇమాంపేట గురుకుల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వైష్ణవి మృతిపై విచారణ జరిపించాలని మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి అన్నారు.సోమవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వైష్ణవి మృతికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్,ఆర్‌సీ వేధింపుల వల్లనే వైష్ణవి ఆత్మహత్య చేసుకుందన్నారు.మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు దేవవరం సుజాత, ప్రస్యా వీణ ,పులిచింతల వీణ, ప్రమీల, జూలకంటి లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

సాంఘిక సమాజసేవకులుగా 20 మందికి గ్రాడ్యుయేషన్

- వరల్డ్ మిషనరీ ఇవాంజెలిజం ఆఫ్ ఇండియా డైరెక్టర్ జాన్‌మార్క్

నవతెలంగాణ-సూర్యాపేట



సాంఘిక సమాజ సేవకులుగా 20 మందికి గ్రాడ్యుయేషన్ ఇవ్వడం జరిగిందని వరల్డ్ మిషనరీ ఇవాంజెలిజం ఆఫ్ ఇండియా డైరెక్టర్ ,రెవ. డా. పి. జాన్‌మార్క్ తెలిపారు. సోమవారం స్థానిక డబ్ల్యూ.యంఇ. చర్చిలో వరల్డ్ మిషనరీ ఇవాంజెలిజం ఆఫ్ ఇండియా సేవా భారత్ ద్వారా రెవ. డా. పి. జాన్‌మార్క్, సేవా భారత్ గుగులోత్ రవికుమార్ ల ఆధ్వర్యంలో సాంఘిక సమాజ సేవ కోసం 20 మంది ఒక సంవత్సరం తర్ఫీదు చేసినవారికి సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బిషప్.సిహెచ్. సాల్మన్ రాజు,బిషప్ దుర్గంప్రభాకర్, రెవ.హాజర్యరెవ. బి.ఐజాక్, పట్టణ అధ్యక్షులు ఐ.గాబ్రియేలు, నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా.జలగం జేమ్స్, రెవ. డా.ఆర్.రూబెన్,పట్టణ కోశాధికారి ఆర్.స్పర్జన్ రాజు,పాస్టర్. బి.జోయల్ మేళ్లచెర్వు, రెవ.మిద్దె నతానియెల్,రెవ. ఎల్క ప్రభాకర్, రెవ. డా. పంది మార్క్,నియోజకవర్గ కోశాధికారి డికెన్.శాగా యాకోబు, మామిడి ప్రవీణ్, ముల్ల రాజు, జెకబ్ జాన్ పాల్గొన్నారు.

ఐదు నెమళ్లు మృతి

నవతెలంగాణ-మోతె



ఐదు నెమళ్లు మృతి చెందిన సంఘటన మండలపరిధిలోని రాఘవపురం జలసాధన సత్య నారాయణ అడవిలో సోమవారం చోటు చేసుకుంది.సెక్షన్ అధికారి గోవర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం..పక్క పొలాల రైతులు పొలాలకు చల్లిన మందు తిని ఐదు నెమళ్లు మృతి చెందాయి.అధికారులు మృతిచెందిన నెమళ్లకు పంచనామా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి, బీట్ అధికారి రమేష్ పాల్గొన్నారు.

సూర్యాపేట మసీదు అక్సా(మర్కజ్ మజీద్) నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణంలోని మసీదు అక్సా(మర్కజ్ మజీద్) నూతన కమిటీ ని సోమవారం ఏకగ్రీ వంగా ఎన్నుకున్నారు. అధ్యక్షు లుగా రిటైర్డ్ ఎస్సై ఎం ఏ బాసిత్,ఉపాధ్యక్షులుగా రిటైర్డ్ ఎండిఓ షకీల్ బాయ్, సెక్రె టరీగా ఆర్టీసీ డిపార్ట్మెంట్ జలీల్ పటేల్, జాయింట్ సెక్రెటరీగా సయ్యద్ ఫసి. లీగల్ అడ్వైజర్ గా రిటైర్డ్ ఎస్సై ఎమ్మే గఫూర్ లు ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల పట్టణ ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేశారు.

ముస్లిం వితంతు మహిళలకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-సూర్యాపేట

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా సూర్యాపేట నియోజకవర్గంలో ఉండే ముస్లిం వితంతు మహిళలకు ది హైదరాబాద్ జకాత్ %ద% ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేసేందుకు ట్రస్ట్ నిర్ణయించిందని ఖాజా ఇస్రార్ అహ్మద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.34 సంవత్సరాల లోపు వున్న ముస్లిం వితంతు మహిళలు ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు స్థానిక 44 వార్డులో తన ఫోన్ నెంబర్‌కు 9848408028 సంప్రదించాలని పేర్కొన్నారు.

శివాలయ అభివృద్ధికి సహకరించాలి

నవతెలంగాణ-చిలుకూరు

శివాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించాలని నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కైలాసపు ఏడుకొండలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో శివాలయనూతన కమిటీ ఎన్నుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. మండల కేంద్రంలో శివాలయాన్ని ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించి ముందుకు తీసుకు పోవడంలో ముఖ్య పాత్ర పోషిం చాలని తెలిపారు ఉపాధ్యక్షులుగా బలేబోయిన రవి, ప్రధాన కార్యదర్శిగా కడియాల రవి, సహాయ కార్యదర్శులుగా బొరెడ్డి అచ్యుతరెడ్డి, కందుకూరి శ్రీను ,ప్రచార కార్యదర్శిగా కాసాని గురవయ్య, కోశాధికారిగా కట్టెకోల సత్యనారాయణ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఎస్కే సొందు మియా,ఎడవెల్లి పుల్లారావు, గంగిరెడ్డి నాగిరెడ్డి, గరినే శేషగిరి అలసగాని వెంకటయ్య, కోలా గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.



పల్లెల్ని కలుషితం చేసున్న బొగ్గుబట్టీలు

- అనుమతులులేకుండా ఇష్టానుసారంగా నడుపుతున్న వైనం
- పట్టించుకోని ఫారెస్ట్‌అధికారులు

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

పచ్చని చెట్లతో కళకళలాడాల్సిన పల్లె సీమలు బొగ్గు బట్టీల వలన కలుషితం అవుతున్నాయన్న చర్చ పల్లెల్లో జరుగుతుంది. వాటిని నివారించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దట్టమైన అడవులు ఉంటేనే వానదేవుడు కరుణించి వర్షాలు కురిపించడం లేదు.కొంతమంది ధన సంపాదన కోసం పచ్చని చెట్లను నరికి పల్లెలను ఎడారులుగా మారుస్తున్నారు. అలా మార్చడం వలన వర్షాలు కురవడం లేదు.బొగ్గుబట్టీలతో పల్లె వాతావరణం కలుషితమవుతుంది. గ్రామాలలో ప్రకృతికి విరుద్ధంగా అనుమతులు లేకుండా గుట్టుచప్పుడు కాకుండా చెట్లను నరికి వేస్తూ బొగ్గుబట్టీలను ప్రయివేట్ వ్యక్తులు కాలుస్తున్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం అడవులను పెంచుతూ పచ్చని చెట్లు ప్రగతికి నాంది అంటూ నినాదాలు చేస్తూ ఉన్న మరోవైపు స్వార్థపూరితంగా చెట్లు నరికివేత కొనసాగుతుంది. ఒకవైపు రూ.లక్షలు వెచ్చించి పచ్చదనం కోసం ప్రభుత్వం నర్సరీలో మొక్కలను పెంచు తుంది. అనుమతులు లేకుండా అధికారుల నిర్లక్ష్యంతో ఆత్మకూర్ఎస్ మండలంలోని దాదాపుగా 42 బొగ్గు బట్టీలు నడుస్తున్నాయి. గ్రామాలలో చెట్లు నరికివేయడం వలన పర్యావరణం సమస్యలు వస్తున్నాయి.అడవులు లేక పోవడం వలన కోతులు గ్రామాలకు రావడంతో పాటు వ్యవసాయ పంటలను నాశనం చేస్తున్నాయి. ప్రతి గ్రామం లోనూ 3 నుండి 4 బొగ్గుబట్టీలు దర్శన మిస్తున్నాయి. వీటిని పట్టించుకోవాల్సిన ఫారెస్ట్ అధికారులు మామూళ్ల మత్తులో పడిపోయారు. పల్లెల్లో మర్రి, మామిడి, సర్కార్ , సుబాబు ఇతర చెట్లను నరికి బొగ్గు కాలుస్తున్నారు. కాల్చిన బొగ్గును నకిరేకల్ హైదరాబాద్- విజయవాడకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. పర్యావరణ కాలుష్యంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే ఇలాంటి బొగ్గుబట్టీలు ఏళ్ల తరబడి గ్రామంలో కొలువు తీరడం



శోషనీయం.ఇకనైనా సంబంధిత అధికారులు బొగ్గుబట్టీలను గ్రామాల్లో నిర్వహించకుండా చర్యలు తీసుకొని పల్లెల్లో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

ఎంపీడీఓకు సన్మానం

నవతెలంగాణ-మర్రిగూడ

మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం బదిలీపై వెళ్తున్న మర్రిగూడ ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావును మర్రిగూడ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఆయనతో ఉన్న అనుభవాలను గుర్తు చేసుకొని తను భవిష్యత్‌లో మరిన్ని ఉన్నతపదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పత్రికా విలేకరులు ఆకుల రఘుమయ్య, మహేశ్వరం సతీష్, పల్లె యాదయ్య,ఏర్పుల శ్రీశైలం, గుణగంటి యాదయ్య, పగడాల అంజి పాల్గొన్నారు.

ఇద్దరు జేబుదొంగల అరెస్టు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఇద్దరు జేబుదొంగ నిందితులను అరెస్టుచేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు ఎస్సై రామ్మూర్తి తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వివరాలను వెల్లడించారు. ఈ నెల 11న కొండమల్లేపల్లి ఆర్టీసీ బస్టాండ్ నందు రమావత్ చందు బస్సును ఎక్కేందుకు వేచి చూస్తుండగా గుర్తుతెలియని దుండగులు జేబులో ఉన్న తన పర్స్‌ను దొంగలించారు. బాధితుని ఫిర్యాదు మేరకు సీసీ కెమెరాలు ఆధారంగా పోలీసులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా వినుకొండ పట్టణం రైలు పేటకు చెందిన పులి దుర్గారావు తండ్రి రామారావు, ప్రకాశం జిల్లా దర్శి మండలం దొనకొండ గ్రామం చెందిన మాట వెంకటేశ్వర్లు తండ్రి పున్నయ్యను పోలీసులు గుర్తించి పట్టుకున్నారు.వీరు ఏపీలో పలు దొంగతనాల కేసుల్లో నిందితులుగా ఉన్నారు.నిందితుల వద్ద నుంచి ఒక కారు, రూ.3500 నగదును స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేశారు.నిందితులను అరెస్టు చేసిన వారిలో హేమునాయక్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



హాలియా ఎస్సైగా సతీష్‌రెడ్డి

నవతెలంగాణ-హాలియా



హాలియా నూతన ఎస్సైగా దేవిరెడ్డి సతీష్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై శోభన్‌బాబు దేవరకొండకు బదిలీపై వెళ్లారు.నల్లగొండ వీఆర్‌లో ఉన్న సతీష్‌రెడ్డి హాలియా పోలీస్‌స్టేషన్‌లో భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు విధులు నిర్వహిస్తానని తెలిపారు. మండల పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.

రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-త్రిపురారం

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని సోమవారం తెల్లవారు జామున పట్టుకున్నట్టు ఎస్సై వీర శేఖర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం .. పోలీసు సిబ్బంది రాగడప మారెమ్మ గుడి వద్ద పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో అశోక్ లెలండ్ వాహనం లో 40 బస్తాల్లో సుమారు 20 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తుండగా పట్టుకున్నారు. వీటిని అక్రమంగా తరలిస్తున్న సీత్యా తండా కు చెందిన ధనావత్ జై పాల్, సాలమ్మ లు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

'ఉచిత విద్యుత్ పొందాలంటే వివరాలు తెలియజేయాలి'

నవతెలంగాణ-అర్వపల్లి

మండలపరిధిలోని విద్యుత్ వినియోగదారులు గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ పొందాలంటే, రేషన్ కార్డు నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, ఫోన్ నెంబర్, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ఫారం నెంబరు, విద్యుత్ అధికారులకు తెలియజేయాలని విద్యుత్ ఏఈ శ్రీకాంత్ అన్నారు.మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వారం రోజుల నుండి విద్యుత్ సిబ్బంది గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉంటున్న చాలామంది ఇప్పటివరకు ఆన్లైన్ చేసుకోలేదన్నారు.పత్రికల ద్వారా, డప్పు చాటింపు ద్వారా, తెలియపరిచిన చాలామంది ఇప్పటివరకు విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించడం లేదన్నారు.ఆన్‌లైన్ వివరాలను నమోదు కాకపోతే బిల్లు చెల్లించవలసి ఉంటుంది, సమయం తక్కువగా ఉన్నందున ప్రజలంతా విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలన్నారు.ఆయన వెంట విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

డివిజన్ కన్వీనర్‌గా రామకృష్ణ పేరు ప్రకటించడం పట్ల ఖండన

నవతెలంగాణ-మిర్యాలగూడ

నల్గొండ జిల్లా కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా బాధ్యుల సమావేశం ఆదివారం నిర్వహించారు. తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తన ప్రమేయ లేకుండా మిర్యాలగూడ డివిజన్ డాక్టర్ బీఆర్.అంబేద్కర్ యువజన సంఘం కన్వీనర్‌గా ప్రకటించడానికి ఖండిస్తున్నానని చెందిన ఉర రామకృష్ణ (ఆర్.కె) పేర్కొన్నారు.20 సంవత్సరాలుగా లేని నాయకత్వ మార్పు ప్రస్తుతం మాత్రమే ఎందుకు ప్రకటించారు.. ఎవరి కుటుంబ స్వార్ధ రాజకీయాల కోసమని ఆయన ప్రశ్నించారు. జిల్లా బాధ్యులు ప్రకటించిన డివిజన్ కమిటీకి, తనకు ఎటువంటి సంబంధం లేదని ప్రకటించారు.

పెద్దవూర ఎస్సైగా వీరబాబు

నవతెలంగాణ-పెద్దవూర



పెద్దవూర మండల ఎస్ఐగా మల్లేపల్లి ఎస్ గా పనిచేసిన వీరబాబు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేసిన అజ్మీరా రమేశ్ నల్గొండ ట్రాఫిక్ ఎస్ఐ బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఐ వీరబాబు మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు అందరూ సహకరించాలని కోరారు. పేకాట, జూదం, అక్రమంగా నడుస్తున్న బెల్టు షాపులు, అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతానన్నారు. మతవిద్వేషాలు రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలో పోస్టింగ్‌లు వ్యాఖ్యలు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు పోలీసు వారి సూచనలు పాటిస్తూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కారు ఢీకొని లారీ క్లీనర్ మృతిచెందిన సంఘటన ఆదివారం రాత్రి మండల పరిధిలోని చిన్న అడిశర్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం ...ఒంగోలు నుండి ఉప్పులోడుతో హైదరాబాద్‌కు వస్తున్నటువంటి లారీ మార్గ మధ్యలో గల చిన్న అడిచర్లపల్లి గ్రామం వద్దకు రాగానే రోడ్డు పక్కకు లారీ ఆపి చాయ్ తాగేందుకు ఆదివారం రాత్రి క్లీనర్ పుదుచ్చేరి మురళి రోడ్డు దాటుతున్నాడు. ఆ సమయంలో సాగర్ వైఫ్ నుంచి కొండమల్లేపల్లి వైపునకు వెళ్తున్న కారుసుబ్రహ్మణ్యం ను బలంగా ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని దేవరకొండ మార్చురికి తరలించి భార్య పుదుచ్చేరి లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

సకాలంలో బిల్లులు చెల్లించి పురపాలకసంఘ అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని ప్రజలు నీటి పన్ను, ఇంటి పన్ను, ఇతర పన్నులు సకాలంలో చెల్లించి ఆలేరు పట్టణ పురోగబివృద్ధికి తోడ్పాటు అందించాలని ,ఆలేరు పురపాలక కమిషనర్ సి చక్రపాణి తెలిపారు. పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను పట్టణంలో బిల్లును పేరుకుపోయాయని తెలియజేశారు. సకాలంలో పనులు చెల్లించి అపరాధ రుసుము నుండి ప్రజలు విముక్తి పొందాలన్నారు. బిల్లులు సకాలంలో చెల్లించని యెడల అపరాధ రుసుము అదనంగా పడుతుందనిపేర్కొన్నారు. చెల్లించని యెడల మున్సిపల్ ఆక్ట్ ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

చల్లూరులో ఘనంగా పల్లకిసేవ

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో పద్మశాలి కులబంధువులు సోమవారం శ్రీ శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి జన్మదినము సందర్భంగా గ్రామంలో భజనలతో స్వామి వారి పల్లకి సేవ ఘనంగా ఊరేగింపు జరిగింది . ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల పెద్దలు సామల.రాజయ్య, పెంట. లక్ష్మినర్సయ్య, బింగి.శ్రీనివాస్, ఘనపురం. రాములు, సత్యనారాయణ, మహేశ్వరం. సిద్దులు,చిన్న ఆంజనేయులు,పెంట, శ్రీహరి, శ్రీనివాస్, బిల్ల.లాలయ్య, గణపురం. మార్కండేయ, గణపురం.శ్రీకాంత్, సుధాకర్, భావనందం, శ్రీను, మహేశ్వరం.సుధాకర్, లక్ష్మిపతి ,పెంట. నాగభూషణం, కడవేరుగు. వెంకటేశం,పద్మశాలి కులబంధువులు పాలుగోన్నారు.

కొడంగల్‌కు మెడికల్ కాలేజీని తరలించడంపై నిరసన

నవతెలంగాణ-భువనగిరి

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లా కేటాయించిన మెడికల్ కాలేజీని కాంగ్రెస్ ప్రభుత్వం కుంటి సాకులతో సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌కు తరలించడానికి నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం పట్టణకేంద్రంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాస్తారోకో నిర్వహించి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూజిల్లాకు కేటాయించిన మెడికల్ కాలేజీని తరలించొద్దని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను నియోజకవర్గాలలో అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు నాయకులు, కోఆప్షన్ నెంబర్లు్ అభిమానులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ ఎక్కడికి తరలిపోలేదు

నవతెలగాణ-తుర్కపల్లి

మెడికల్ కాలేజీ ఎక్కడికి తరలిపోలేదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. యాదాద్రి జిల్లాకు మంజూరు అయినా మెడికల్ కాలేజీ ఎక్కడికి తరలిపోలేదని, మెడికల్ కాలేజీ కోసం స్థల పరిశాలన జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆదరణను చూసి ఓర్వలేక అర్థంలేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. మెడికల్ కాలేజ్ ని నిర్లక్ష్యం చేసిందే గత ప్రభుత్వమని, మెడికల్ కాలేజీ కోసం ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రత్యేక దృష్టి పెట్టి పని చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్ నాయక్, డీసీసీ ఉపాధ్యక్షులు ధనావత్ భాస్కర్ నాయక్, మాజీ సర్పంచ్ సోమళ్ల వెంకటేశ్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వల్లపు రమేశ్, నాయకులు బొల్లారం జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మార్కండేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయం 47వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం మార్కండేశ్వర స్వామి జన్మదినం రక్షపుష్పార్చన పవిత్రోత్సవం పంచామృత స్నానం చోడోషోపాచార అష్టోత్తర శతనామావళి పూజ నైవేద్యం నివేదన కార్యక్రమాలు నిర్వహించారు కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు బడుగు చెన్నకేశవ ఉపాధ్యక్షులు భోగ చంద్రశేఖర్ కార్యదర్శి రుద్ర బాలరాజు కోశాధికారి మంగళపల్లి రాజా రమేష్ ధర్మకర్తలు భారత బాలరత్నం మంగళపల్లి రమేష్ పాలాది యాదగ సీత కృష్ణ, భువనగిరి యాదగిరి భోగ సిద్ధిరాములు , గోలి యాదగిరి, గుండు బాల నరసింహ, కర్నాటి భార్గవి, ఎలగందుల రాజ్యలక్ష్మి, సీత వరమ్మ, పట్నం పారిజాత, అర్చకులు దోర్నాల కృష్ణ , మహేశ్వరం ప్రసాద్, బొమ్మ పాండు, మేకల నరేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'కేసీఆర్ బహిరంగ సభను బహిష్కరించాలి'

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

నల్లగొండలో రేపు జరగబోయే కేసీఆర్ బహిరంగ సభను బహిష్కరించాలని నల్గొండ జిల్లా ప్రజలను డిసిసిబి మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్‌నేత సోమవారం పిలుపునిచ్చారు.10 సంవత్సరాలు కేసీఆర్ ను పరిపాలించమని తెలంగాణ ప్రజలు అధికారమిస్తే నల్లగొండ జిల్లాను ఎడారిగా మార్చారని శ్రీనివాస నేత అన్నారు. గతంలోనే నక్కలగండి, డిండి ఎత్తిపోతల పథకాలు 50 శాతం పూర్తయిన ఇప్పటివరకు వాటికి పూర్తి చేయలేదని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టులో 1 కోట్ల అవినీతి చేసిన కేసీఆర్ నల్లగొండ జిల్లాకు రాకుండా అడ్డుకోవాలని పిల్లల మరి శ్రీనివాస్ నేత పిలుపునిచ్చారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు గతంలో ఎప్పుడైనా అసెంబ్లీలో ప్రాజెక్టుల గురించి మాట్లాడిరా అని నిలదీశారు.ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రాజెక్టులకు నిధులు కేటాయించకుండా భ్రష్టు పట్టించారో కోమటిరెడ్డి బ్రదర్స్ ఈరోజు అసెంబ్లీలో బహిరంగంగా వివరించారని అన్నారు.ఎస్ఎల్ బిసి,ఉదయ సముద్రం ప్రాజెక్టులకు దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి కేటాయించిన నిధులే తప్ప 10 సంవత్సరాలుగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్క రూపాయి కేటాయించి అభివృద్ధి చేయలేదని పిల్లలమర్రి శ్రీనివాస్ నేత దుయ్యబెట్టారు.ఏం మొఖం పెట్టుకొని రేపు నల్లగొండకు కేసిఆర్ వస్తున్నారని విమర్శించారు.

భారత్ బంద్‌ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ఈనెల 16 నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలనిసీఐటీయూజిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుంటోజు శ్రీనివాస చారి కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఎంపీఓ నరసింహారావు సమ్మెనోటీస్ అందజేశారు. అనంతరం సమ్మె ప్రచార కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రలోని బిజేపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10సంవత్సరాలు అవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. గ్రామీణ ప్రాంతంలో వలసలు తగ్గాలనే ఉద్దేశ్యంతో వామపక్షాలు యూపీఏ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఉపాధి హామీచట్టం తీసుకో వచ్చిందన్నారు.బిజేపి ప్రభుత్వంఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గిస్తూ ఎత్తి వేసేకుట్ర చేస్తుందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లాకమిటీ సభ్యులు చింతకాయల నర్సింహ, పిట్ట రాములు, కుక్కల అంజయ్య, కొంగరి మారయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

డీపీఆర్ఓకు ఘనంగా సన్మానం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

సమాచార,పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు గా నల్గొండ జిల్లా నుండి మహబూబ్ నగర్ కు ఎన్నికల బదిలీ లలో బాగంగా బదిలీ అయిన పి.శ్రీనివాస్ కు అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్(రెవెన్యూ),జిల్లా అధికారులు సోమవారం కలెక్టర్ కార్యాలయం లో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారిగా 5 సం. ల 9 నెలలు జిల్లాలో సేవలు అందించారని కొనియాడారు.పి.శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్ లు,అందరి సహకారం తో విధులు నిర్వర్తించడం జరిగిందని, సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుండి జిల్లాలో

మానవ హక్కుల కమిషన్ సభ్యురాలి పర్యటన

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు విజయభారతి సయాని ఈ నెల 13 నుండి 15 వరకు జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మానవ హక్కులకు సంబంధించి ఎవరైనా దరఖాస్తులను జాతీయ కమిషన్ సభ్యురాలుకు సమర్పించదలచినట్లైతే లైజన్ అధికారి , గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ సెల్ నంబర్ 7780696154 ను సంప్రదించాలని ఆమె తెలిపారు.

కేసీఆర్ సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

ఆలేరు నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని చలో నల్గొండ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. కృష్ణ బేసిన్ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్మెంట్ బోర్డు కేంద్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణ వ్యతిరేక వైఖరిని ఖండిస్తూ, కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడుకునేందుకు చలో నల్గొండ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కార్యకర్తలకు ప్రజలకు పిలుపునిచ్చారు.

బేగంపేటలో జయంతి ఉత్సవాలు

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని బేగంపేట గ్రామంలో సోమవారం భక్తమార్కండేయ జయంతోత్సవం సందర్భంగా బేగంపేటలోని పద్మ శాలీలు భక్త మార్కండేయ జయంతోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భోగ హరినాథ్, పెంట ఆంజనేయులు, పెంట గోపాల్, భోగ కమలాకర్, చెడుచూపు కృష్ణ, నల్ల విష్ణు, భోగ నాగరాజు, తిడుతూపు రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

నక్షబాట ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

యాదగిరిగుట్ట మండలం కాచారం సోమవారం, రైతులు వైద్యుల తిరుపతి, వైద్యుల ప్రకాష్, వైద్యుల కవిత, వైద్యుల నారాయణ, ఏర్ల భాస్కర్ రెడ్డి, ఏర్ల సంతోష్ రెడ్డిలు, తెలిపిన వివరాల ప్రకారం ఆలేరు నుండి రఘునాథపురం వెళ్లే దారిలో కాచారం రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 136, 142 మధ్యలో నుండి నక్షబాట ఉన్నది. సుమారు 15 మంది రైతులకు ఈ నక్ష భాట ద్వారానే పోలాల్లోకి పోవడానికి దారి కలదు. 136 సర్వేనెంబర్ రైతు దడిగే మల్లయ్య తండ్రి నరసయ్య ఈ నక్ష బాటను ఆక్రమించి కడిలు పాతి, జాలి వేసినాడు, ఇలా చేయడం వల్ల 15 మంది రైతులకు దారి లేక వ్యవసాయం చేయలేకపోతున్నారు. గతంలో ఎస్సై, సిఐ, తాసిల్దార్లకు మా సమస్యను తెలియజేసిన పరిష్కారం కాలేదు అన్నారు. మేము రైతుల మందిరం వ్యవసాయం మీదనే జీవనం సాగిస్తున్నాము, కాబట్టి నక్షబాటను ఆక్రమించిన వ్యక్తిపై చర్యలు తీసుకుని 15 మంది రైతు కుటుంబాలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము అని తెలిపారు.

దేవాలయ కమిటీ చైర్మెన్‌గా కుర్నాల వెంకటేష్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

స్వాములవారి లింగోటం గ్రామంలో 100 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీశ్రీశ్రీ ఓంకారేశ్వర స్వామి వారి దేవాలయ కమిటీ అధ్యక్షులుగా కుర్నాల వెంకటేష్‌ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.తన ఎన్నికకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, సింగిల్ విండో వైస్ చైర్మెన్ చెన్నగోని అంజయ్య జిల్లా కాంగ్రెస్ నాయకులు బీమిడి ప్రదీప్‌జీ, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, కార్యకర్తలందరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేసారు. దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి తప్పకుండ నిర్వర్తించి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తానని తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

రోడ్డుపమాదంలో మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రాయగిరి గ్రామంలో సోమవారం తెల్లవారుజామున జరిగింది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఉప్పల్‌కి చెందిన బూరుగుల రాంరెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి నిన్న యాదాద్రి దర్శనంకు వచ్చి రాత్రి అక్కడే రెడ్డి సత్రంలో పడుకొని తెల్లవారుజామున 4 గం. ల 30 నిలకు కారులో తిరుగు పయనమయ్యారు. అతని భార్య నవనీత(28) అతని సోదరుడు సల్లా సుధాకర్ రెడ్డి రాయల్ ఎన్ ఫీల్డ్ బైక్ ఎక్కి హైదరాబాద్ కి వెళ్తుండగా మార్గమధ్యలో రాయిగిరి జెడ్‌పిహెచ్ఎస్ స్కూల్ సమీపంలోని స్పీడ్ బ్రేకర్ వద్ద బైక్ అదుపు తప్పడంతో వెనుక కూర్చున్న నవనీతక్రింద పడగా తలకు రక్తగాయం అయిందనీ, ఆసుపత్రికి తరలించే లోపే మధ్యలోనే చనిపోయిందని తెలిపారు. భర్త బూరుగుల రాంరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు భువనగిరి రూరల్ ఎస్ఐ వి సంతోష్ కుమార్ తెలిపారు.

సమ్మెను విజయవంతం చేయండి

నవతెలంగాణ-రాజాపేట

నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల16న దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్,పారిశ్రామిక సమ్మె ను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టి యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగు శ్రీశైలం కోరారు. సోమవారం మండల కేంద్రంలో గ్రామీణ భారత్ బంద్,పారిశ్రామిక సమ్మె పోస్టర్ లను లిశక్తి హమాలీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జనార్ధన్,శ్రీశైలం లు మాట్లాడుతూ,ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ ఆ హామీని తుంగలో తొక్కి,దేశ,ప్రజల ప్రయోజనాలను,అభివృద్ధిని మరిచిన మోడీ బడా కార్పోరేట్ సంస్థలకు ప్రభుత్వ రంగ సంస్థలను దారాదత్తం చేస్తున్నాడని విమర్శించారు. లిఈ కార్యక్రమంలో శక్తి హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు బుగ్గ నర్సింహులు, ఎమ్మ బాలరాజు, బైకని బిక్ష పతి, బుగ్గ కొమురయ్య, కాకల్ల సిద్దులు,కలిపాక బాలయ్య, కొజిగ వీరయ్య, బండి సిద్దులు,కడారి పర్వతాలు, ఎర్ర గోకుల రంజిత్,దోమల పాండు,దోమల అంజిబాయ్,మేక ఉపేందర్, బచ్చుల నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

బేటి బచావో బేటి పడావో

నవతెలంగాణ-చౌడుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేటలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డి.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీ తగ్గట్టు బాలికలు మెలకువలు తెలుసుకోవాలని అన్నారు. సృష్టిలో స్త్రీ పురుషులు అందరూ సమానంగానే సమాజం భావించాలని చెప్పారు.బాలికలు ఆత్మ ధైర్యంతో పోటీ ప్రపంచాన్ని ఎదుర్కొని ఎంచుకున్న గమ్యస్థానాన్ని చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఆర్వి.అనురాధ మాట్లాడుతూ అమ్మాయిలు చదువుతోపాటు పౌష్టికరం తీసుకోవాలని సూచించారు.అంతకుముందు భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని తెరమీద వర్క్ షాప్ ని బాలికలకు చూపించారు.అనంతరం బాలికలు చేసిన నృత్యాన్ని తిలకించారు.బేటి బచావో బేటి పడావో కోఆర్డినేటర్ రాధ,విజయ లలిత అసోసియేట్ ప్రొఫెసర్ జంగయ్య,ఏసిడిపిఓ సమీరా ఎస్.నాగేశ్వరరావు తూప్రాన్ పేట జడ్పిహెచ్ఎస్ హెచ్ఎం సిహెచ్.నర్సింగరావు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ స్వర్ణరత్నం తదితరులు పాల్గొన్నారు.

మద్యం విక్రయాలు నిర్మూలించాలని వినతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలొని బస్వాపూర్ గ్రామంలో మద్యం విక్రయాలు, బెల్టు షాపులు నిర్మూలించాలని కోరుతూ యువజన సంఘాల నాయకులు సోమవారం బస్వాపూర్ ప్రత్యేక పాలన అధికారి స్థానిక తహసీల్దార్, ఎక్సైజ్ అధికారులకు ,భువనగిరి రూరల్ ఎస్సై కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువజన సంఘాల నాయకులు అధికారులతో మాట్లాడుతూ బస్వాపూర్ గ్రామంలో మద్యం సేవించి యువకులు ఒక్క నెల లోపల ఐదు మంది చనిపోవడం దురదృష్టకరమని, వారి కుటుంబాలు పిల్లలు వీధిన పడ్డారని, మద్యం సేవించిన యువకులు గ్రామంలో గొడవలు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు చిక్కుల వెంకటేశం, కస్తూరి పాండు, మచ్చ తిరుపతి, రాసాల నరసింహ, మాటూరి అనిల్ కుమార్, దూసరి మహేష్, అన్నం పట్ల బాలస్వామి, కడారి చందు, మచ్చ జహంగీర్, చిక్క కిరణ్, కస్తూరి నరేష్ లు పాల్గొన్నారు.